# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 311 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 25-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




కూటమి పాలనలో అడ్డూ అదుపు లేకుండా పేకాట డెన్‌లు'



నేను ఏ పార్టీలో ఉంటే వారిదే విజయం: దానం

## గత ప్రభుత్వ అవినీతి
# ఒక్కొక్కటిగా బయటకు వస్తుంది

### జనవరి నెలాఖరుకు రోడ్ల నిర్మాణాలు పూర్తి

ఏపీలో వచ్చే జనవరి చివరి వరకు రోడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామని రోడ్లు-భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పష్టం చేసారు.

గుంతలు లేని రోడ్లు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు.



ఏపీలో వచ్చే జనవరి చివరి వరకు రోడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామని రోడ్లు-భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పష్టం చేసారు. గుంతలు లేని రోడ్లు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.861 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా 22,299 కి.మీ. మిగతా 2లో

## హరీష్ రావు లాగా మాకు ఆ అలవాట్లు లేవు



ఇరిగేషన్ విషయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు బరితెగించి అబద్ధాలు మాట్లాడుతున్నారని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

సెక్రెటేరియట్‌లో మంత్రి మీడియాతో మాట్లాడారు. తమ ప్రభుత్వంలో పాలమూరు-రంగారెడ్డికి రూ.7వేల కోట్లు ఖర్చు చేశామని.. వాటి లెక్కలు చెప్తామని అన్నారు.

ఇరిగేషన్ విషయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు బరితెగించి అబద్ధాలు మాట్లాడు తున్నారని రాష్ట్ర మిగతా 2లో

## టీడీపీ-జనసేన దుష్ప్రచారం
# ఆర్బీఐ నివేదికతో బట్టబయలు

### ఇది అసలు నిజం

గత ప్రభుత్వ హయాంలో బ్రాండ్ ఏపీ దెబ్బతిందని టీడీపీ, జనసేన నేతలు పచ్చి అబద్ధాలు

పెట్టుబడిదారులు పారిపోయారంటూ నాడూ.. నేడు దుష్ప్రచారం

2019-24 మధ్య తయారీ రంగంలో దక్షిణ భారతదేశంలోనే ఏపీ నంబర్ వన్.. దేశంలో ఐదో స్థానం

పారిశ్రామికాభివృద్ధిలో దక్షిణ భారతదేశంలో నంబర్ వన్.. దేశంలో ఎనిమిదో స్థానం



రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిపై టీడీపీ, జనసేన నేతలు చేస్తున్న దుష్ప్రచారాలపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019-24 మధ్య పారిశ్రామిక ప్రగతి, తయారీ రంగంలో వృద్ధిపై స్థూల విలువ జోడింపు మిగతా 2లో

## 'బాధ్యతతో పని చేయండి'



- నూతనంగా ఎన్నికైన సర్పంచులు బాధ్యతతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.
- మాడ్గుల మండలం ఫిరోజ్ నగర్, నాగిళ్ల గ్రామాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచులు కలకొండ జంగమ్మ, పాలకుర్ల సంతోష రాజు గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలవగా వారిని పూల బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.
- ప్రజలకు జవాబుదారీగా ఉంటూ గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకొని ఆదర్శ సర్పంచులుగా పేరు తెచ్చుకోవాలని సూచించారు.

నూతనంగా ఎన్నికైన సర్పంచులు బాధ్యతతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని మిగతా 2లో

## అప్పటికల్లా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, రెగ్యులర్
# ఉద్యోగుల వివరాలివ్వాలి

### పనితీరు మారాలి
### అధికారులంతా జవాబుదారీతనంతో పనిచేయాలి
### నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
### ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

సచివాలయంలో మూడు గంటలకు పైగా భేటీ

అధికారుల పనితీరును ప్రతి 3 నెలలకోమారు స్వయంగా సమీక్షిస్తా..

అద్దె భవనాలకు చెల్లుచీటీ.. కార్యాలయాలన్నీ ప్రభుత్వ భవనాల్లోనే ఉండాలి

జనవరి 31 నుంచి కాగితాల ఫైళ్లు మాణద్దు.. అన్నీ ఈ-ఫైలింగ్‌లోనే ఉండాలి

అధికారులంతా జవాబుదారీతనంతో పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

ప్రస్తుత పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు.

పనితీరులో మార్పురాకపోయినా, నిర్లక్ష్యంగా వ్యవహరించినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, చర్యలు తప్పవని హెచ్చరించారు.

అన్ని శాఖల కార్యదర్శుల పనితీరును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతినెలా సమీక్షిస్తారని, తాను ప్రతి 3 నెలలకోమారు సమీక్షిస్తానని స్పష్టం చేశారు.

పది రోజులకోమారు విధిగా ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు.

'గడిచిన రెండేళ్లలో ప్రజా ప్రభుత్వం కొన్ని విజయాలు సాధించింది.

భవిష్యత్తు కోసం మరిన్ని ప్రణాళికలు రూపొందించింది.

గతంలో ఇంధన, విద్య, నీటిపారుదల, ఆరోగ్య, పర్యాటక శాఖలకు ఒక విధానం అంటూ లేకపోవడంవల్ల సమస్యలు ఉత్పన్నం అయ్యాయి.

ఈ సమస్యలను గుర్తించి కీలకమైన శాఖలకు నిర్దిష్ట విధానాలను తీసుకువచ్చాం.



విజన్ అంటే కేవలం ప్రచారానికే పరిమితమనే అపోహను తిప్పికొట్టేలా, విజన్‌లో ఉన్న ప్రతి అంశం అమలు చేసేందుకు అధికారులు వెంటనే నడుం బిగించాలి. ఎంత గొప్ప కార్యాచరణ తీసుకున్నా అధికారుల సహకారం ఉండాలి.

అధికారులంతా జవాబుదారీతనంతో పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రస్తుత పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. పనితీరులో మార్పురాక పోయినా, నిర్లక్ష్యంగా వ్యవహరించినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని శాఖల కార్యదర్శుల పనితీరును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతినెలా సమీక్షిస్తారని, తాను ప్రతి 3 నెలలకోమారు సమీక్షిస్తానని మిగతా 2లో


## ఆ కేసు కంటే.. టీవీ సీరియల్స్ త్వరగా అయిపోయాయి



- ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్‌లకు సిట్ నోటీసులు ఇవ్వాలని నిర్ణయించడం స్వాగతిస్తున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.
- తనతోపాటు అగ్ర నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేయడంతో పాటు ఎన్నో కుటుంబాల్లో చిచ్చు పెట్టారని మండిపడ్డారు.
- ఒక ప్రకటనలో పేర్కొంటూ ఆఖరికి కన్న బిడ్డ, అల్లుడి ఫోన్లను కూడా ట్యాప్ చేసిన నీచులు, దేశవ్యాప్తంగా మంచి పేరున్న ఎస్ఐబీ వ్యవస్థను రాష్ట్రంలో భ్రష్టు పట్టించారని ఆరోపించారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్‌లకు సిట్ నోటీసులు ఇవ్వాలని నిర్ణయించడం స్వాగతిస్తున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.తనతోపాటు అగ్ర నేతల మిగతా 2లో

## నింగిలోకి దూసుకెళ్లిన 'బాహుబలి' రాకెట్..



ఇస్రో ఖాతాలో మరో భారీ వాణిజ్య విజయం

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో అద్భుత విజయాన్ని నమోదు చేసింది.

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ రోజు ఉదయం సరిగ్గా 08:55:30 గంటలకు LVM3-M6 రాకెట్ మిగతా 2లో

## ముహమ్మద్ యూనస్
## ఏదో ఒక రోజు బంగ్లాదేశ్ విడిచి పారిపోవాల్సి వస్తుంది

హాదీ హత్యతో అట్టుడుకుతున్న బంగ్లాదేశ్

హత్య వెనుక తాత్కాలిక ప్రభుత్వం ఉందన్న హాదీ సోదరుడు

హాదీని హత్య చేసిన వారిని వెంటనే పట్టుకోవాలని డిమాండ్




బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితులు ఉద్రిక్తతతో నిండిపోయాయి. హింసాత్మక ఘటనలతో దేశం అట్టుడుకుతోంది. మిగతా 2లో

## యుద్ధాలకు సిద్ధంగా ఉండాలి

ఉగ్రవాదం, సరిహద్దు వివాదాలు సవాళ్లుగా ఉన్నాయన్న అనిల్ చౌహాన్

ఇద్దరు ప్రత్యర్థులు అణుసామర్థ్యం కలిగి ఉన్నారన్న సీడీఎస్

ఎలాంటి సవాలునైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని వ్యాఖ్య



స్వల్పకాలిక, దీర్ఘకాలిక యుద్ధాలకు భారత్ సంసిద్ధంగా ఉండాలని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అణు సామర్థ్యం కలిగిన చైనా, పాకిస్థాన్ నుంచి ముప్పు మిగతా 2లో

## 'పవన్ అంటే.. ఓవరాక్షన్.. ఇరిటేషన్.. కన్ఫ్యూజన్'



చంద్రబాబుకి రాజకీయంగా ఇబ్బంది వచ్చినప్పుడు పనిచేసే పొలిటికల్ టూల్‌లా పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నాడని.. అందుకోసం ఆయన దగ్గర మేత తిని వైఎస్సార్‌సీపీ గురించి నోటికొచ్చినట్టు కూతలు కూస్తున్నాడంటూ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు పోతిన మహేష్ మండిపడ్డారు.

చంద్రబాబుకి రాజకీయంగా ఇబ్బంది వచ్చినప్పుడు పనిచేసే పొలిటికల్ టూల్‌లా పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నాడని.. మిగతా 2లో

## నిర్దేశిత గడువులోగా ధాన్యం కొనుగోళ్లు
# పూర్తి చేయాలి

### మామిడి రైతులకు ప్రాసెసింగ్ యూనిట్లు సహకరించాలి
### ధాన్యం కొనుగోళ్లల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

ఐటీ విప్లవం తర్వాత క్వాంటం విప్లవం.. దానికి ఏపీనే నాయకత్వం

అమరావతిని భారత క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

ఇప్పటికే క్వాంటం స్కిల్ ప్రోగ్రామ్‌కు 54 వేల మంది రిజిస్ట్రేషన్

ధాన్యం కొనుగోళ్ల సహా వివిధ పంట ఉత్పత్తుల మార్కెటింగ్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష


ఉద్దేశపూర్వకంగా నష్టం కలిగించే పల్ప్ యూనిట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం

వచ్చే రెండేళ్లలో ఏపీలోనే క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు ఉత్పత్తి చేస్తామని ప్రకటన

లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయాలనేది ప్రభుత్వ ప్రణాళిక అన్న చంద్రబాబు

విశాఖ డేటా సెంటర్ల గ్లోబల్ హబ్‌గా మారుతోందని వ్యాఖ్య

క్వాంటం, ఏఐ, గ్రీన్ హైడ్రోజన్‌తో ఫ్యూచర్ రెడీ ఏపీ నిర్మాణమని వెల్లడి



వచ్చే రెండేళ్లలో అమరావతిలోనే క్వాంటం కంప్యూటింగ్ పరికరాల ఉత్పత్తి ప్రారంభిస్తామని, లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయడమే లక్ష్యమని తెలిపారు.

"క్వాంటం టాక్ బై సీఎం సీబీఎన్" కార్యక్రమంలో సీఎం చంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగం చేశారు. క్వాంటం టెక్నాలజీ, భారత విజ్ఞాన చరిత్ర, దేశ-రాష్ట్ర భవిష్యత్ ఆర్థిక దిశపై సమగ్రంగా వివరిస్తూ, అమరావతిని భారత మిగతా 2లో

## సరికొత్త హంగులతో విశాఖ రైల్వే స్టేషన్



- విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయి.
- ఈ క్రమంలో విశాఖ ఎంపీ మాత్కుమిల్లి భరత్ వాల్తేరు రైల్వే డివిజన్ అధికారులతో కలిసి స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయి. ఈ క్రమంలో విశాఖ ఎంపీ మాత్కుమిల్లి భరత్ వాల్తేరు రైల్వే డివిజన్ మిగతా 2లో

## నింగిలోకి దూసుకెళ్లిన ‘బాహుబలి’ రాకెట్..

నింగిలోకి దూసుకెళ్లింది.అమెరికాకు చెందిన ఏఎస్టీ స్పేస్‌మొబైల్ సంస్థ రూపొందించిన అత్యంత భారీ కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్-2 ను ఇది విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. మొత్తం మూడు దశల్లో 15 నిమిషాల్లో ఈ ప్రయోగం సక్సెస్ అయింది. సుమారు 6,100 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం, ఇస్రో ఇప్పటివరకు ప్రయోగించిన అత్యంత బరువైన వాణిజ్య పేలోడ్‌గా రికార్డు సృష్టించింది. దీంతో ఇస్రో కేంద్రంలో సంబరాలు మొదలయ్యాయి.

## ముహమ్మద్ యూనస్ ఏదో ఒక రోజు బంగ్లాదేశ్ విడిచి పారిపోవాల్సి వస్తుంది

ఇటీవల జరిగిన యువ నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్య దేశవ్యాప్తంగా హింసకు దారితీసింది. తాజాగా హాదీ సోదరుడు ఒమర్ సంచలన ఆరోపణలు చేశారు. హాదీ హత్యలో తాత్కాలిక ప్రభుత్వం పాత్ర ఉందని ఆయన ఆరోపించారు.“మీరు హాదీని చంపారు. ఈ ఘటనను వాడుకుని వచ్చే ఏడాది జరగాల్సిన ఎన్నికలను రద్దు చేయాలని చూస్తున్నారు. హాదీని హత్య చేసిన వారిని వెంటనే పట్టుకోండి. హాదీ హత్య విషయంలో న్యాయం జరగకుంటే, తాత్కాలికక ప్రభుత్వ అధినేత ముహమ్మద్ యూనస్ కూడా ఒక రోజు బంగ్లాదేశ్‌ను విడిచి పారిపోవాల్సి వస్తుంది” అని ఆయన హెచ్చరించారు.హాదీ గతేడాది విద్యార్థి ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఆ ఉద్యమం షేక్ హసీనా ప్రభుత్వాన్ని దేశం వీడే స్థితికి తీసుకెళ్లింది. ఈ నేపథ్యంలో, హాదీ హత్య ఘటన బంగ్లాలో ఉత్కంఠకర రాజకీయ పరిణామాలను సృష్టించింది.

## యుద్ధాలకు సిద్ధంగా ఉండాలి

పొంచి ఉన్న నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఐఐటీ బాంబేలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఉగ్రవాదం, సరిహద్దు వివాదాలు సవాళ్లుగా ఉన్నాయని గుర్తు చేశారు.భారత్‌కు ఇద్దరు ప్రత్యర్థులు ఉన్నారని, ఆ రెండు దేశాలు అణ్వాయుధ సామర్థ్యం కలిగి ఉన్నాయని ఆయన తెలిపారు. ఆ దేశాల నుంచి వచ్చే ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనేందుకు మనం సిద్ధంగా ఉండాలని అన్నారు. గతంలో నిర్వహించిన ఆపరేషన్ల మాదిరిగానే ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి స్వల్ప, దీర్ఘకాలిక ఘర్షణలకు సిద్ధంగా ఉండాలని సూచించారు.ఇప్పటికే కొనసాగుతున్న సరిహద్దు వివాదాల కారణంగా భూతల ఘర్షణల్లో పోరాడేందుకు సంసిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. అయితే వీటిని నివారించేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలని అభిప్రాయపడ్డారు. కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, హైపర్ సోనిక్స్, రోబోటిక్స్, ఎడ్జ్ కంప్యూటింగ్ యుద్ధ తీరును మారుస్తున్నాయని అన్నారు.

## ‘బాధ్యతతో పని చేయండి’

మాజీ మంత్రి, ఎమ్మెల్యే, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.మాడ్గుల మండలం ఫిరోజ్ నగర్, నాగిళ్ల గ్రామాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచులు కలకొండ జంగమ్మ, పాలకుర్ల సంతోష రాజు గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలవగా వారిని పూల బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలకు జవాబుదారీగా ఉంటూ గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకొని ఆదర్శ సర్పంచులుగా పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ కాంచనపల్లి సత్తయ్య గౌడ్, నాగిళ్ల బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సురమల్ల చెన్నయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురమల్ల సుభాష్, మాజీ ఎంపిటిసి సురమల్ల సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ యాతం జంగయ్య యాదవ్, నాయకులు చల మంద గౌడ్ ,మహేష్, బన్నె వరుణ్, గోసుల శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఆ కేసు కంటే.. టీవీ సీరియల్స్ త్వరగా అయిపోయాయి

ఫోన్లను కూడా ట్యాప్ చేయడంతో పాటు ఎన్నో కుటుంబాల్లో చిచ్చు పెట్టారని మండిపడ్డారు. ఒక ప్రకటనలో పేర్కొంటూ ఆఖరికి కన్న బిడ్డ, అల్లుడి ఫోన్లను కూడా ట్యాప్ చేసిన నీచులు, దేశవ్యాప్తంగా మంచి పేరున్న ఎస్ఐబీ వ్యవస్థను రాష్ట్రంలో భ్రష్టు పట్టించారని ఆరోపించారు. ఎస్ఐబీని అడ్డుపెట్టుకుని బ్లాక్ మెయిల్ చేసి కాంట్రాక్టర్లు, లీడర్ల వద్ద డబ్బులు వసూలు చేసినట్లు కూడా ఆరోపణలున్నాయన్నారు. కేసీఆర్, కేటీఆర్ లకు నోటీసులిచ్చి చేతులు దులుపుకుంటారా, పూర్తిస్థాయిలో విచారణ జరిపి దోషులను తేల్చుతారా అనేది అనుమానంగా ఉందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ కేసు టీవీ సీరియల్‌లా సాగదీస్తున్నారే తప్ప చర్యలు చేపట్టడం లేదన్నారు. ఈ కేసు సమయంలో ప్రారంభమైన టీవీ సీరియల్స్ ఎపిసోడ్స్ కూడా అయిపోయాయే తప్ప ఫోన్ ట్యాపింగ్ కేసు మాత్రం ఇంకా సాగుతుందని ఎద్దేవా చేశారు. విచారణ అధికారులపై ఒత్తిడి తీసుకురాకుండా స్వేచ్ఛ ఇవ్వాలని, బడా పారిశ్రామికవేత్తలను, లీడర్లను, వ్యాపారాలను ఫోన్ ట్యాపింగ్ పేరుతో బెదిరించి డబ్బులు చేసిన వ్యవహారంపైనా నిగ్గు తేల్చాలని డిమాండ్?చేశారు.ఫోన్ ట్యాపింగ్ సూత్రధారుల కుట్రలను బయటపెట్టాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు.

## ‘పవన్ అంటే.. ఓవరాక్షన్.. ఇరిటేషన్.. కన్ఫ్యూజన్’

అందుకోసం ఆయన దగ్గర మేత తిని వైఎస్సార్‌సీపీ గురించి నోటికొచ్చినట్టు కూతలు కూస్తున్నాడంటూ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు పోతిన మహేష్ మండిపడ్డారు.ఆయన తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్ర ప్రజలందరికీ చేరిందని, దాన్నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే పవన్ కళ్యాణ్ సమయం, సందర్భం లేకుండా మధ్యలో వచ్చి వైఎస్సార్‌సీపీ నాయకుల గురించి నోటికొచ్చినట్లు మాట్లాడి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడని ధ్వజమెత్తారు.ఆయన ఎప్పుడు ఏం మాట్లాడతాడో ఆయనకే స్పష్టత ఉండదని, సినిమా భాషలో ఆయన మైండ్ సెట్ గురించి చెప్పాలంటే ఓపెనింగ్‌లో ఓవరాక్షన్, ఇంటర్వెల్‌లో ఇరిటేషన్, క్లైమాక్స్‌లో కన్ఫ్యూజన్ అన్నట్టుగా ఉందంటూ పోతిన మహేష్ దుయ్యబట్టారు. సింగపూర్‌లో అమలు చేసే కేనింగ్ పనిష్మెంట్ విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్న జనసేనలో ఎమ్మెల్యేల దగ్గర నుంచే మొదలుపెట్టాలని సూచించారు. చంద్రబాబుకి సపోర్టు చేయడానికి జనసేన పార్టీ పెట్టి ఆ పార్టీ కార్యకర్తలతో టీడీపీ జెండాలు మోయిస్తున్న పవన్ కళ్యాణ్‌కి ఆత్మాభిమానం ఉందా అంటూ ఆయన ప్రశ్నించారు.పిల్లనిచ్చిన మామ నుంచి తెలుగుదేశం పార్టీని లాక్కున్న చంద్రబాబు, చిరంజీవి ద్వారా సినిమాల్లోకి ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కళ్యాణ్.. సొంతంగా పార్టీ పెట్టి సొంతంగా అధికారంలోకి తీసుకొచ్చిన వైఎస్ జగన్ పేరెత్తే అర్హత కూడా లేదని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్న ఈ 18 నెలల కాలంలో ప్రజల కోసం తాను చేసిన ఒక్క మంచి పని ఉన్నా చూపించాలని పవన్ కళ్యాణ్‌కు సవాల్ విసిరారు. ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తున్నా, 18 లక్షల మంది జాబ్ కార్డులు తీసేసినా నోరు మెదపని పవన్ కళ్యాణ్ ప్రజల బాగోగులు అంటూ డ్రామాలాడుతున్నారని, ముందుగా తన శాఖలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని పోతిన మహేష్ హితవు పలికారు.

## సరికొత్త హంగులతో విశాఖ రైల్వే స్టేషన్

అధికారులతో కలిసి స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ. 500 కోట్ల భారీ వ్యయంతో పునరాభివృద్ధి ప్రాజెక్టును చేపట్టినట్లు వెల్లడించారు. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ పనులు ఇప్పుడు వేగం పుంజుకున్నాయన్నారు. రాబోయే 20 నెలల్లో విశాఖ రైల్వే స్టేషన్ సరికొత్త హంగులతో, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలతో దర్శనమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్లాట్‌ఫామ్‌ల ఆధునీకరణతో పాటు స్టేషన్ పశ్చిమ రైల్వే గేట్ ప్రాంతాన్ని కూడా ప్రయాణికులకు సులభతరంగా ఉండేలా అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.అంతేకాకుండా ఉత్తర ఆంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు ప్రక్రియలో కీలక ఘట్టం పూర్తయిందని శ్రీభరత్ తెలిపారు. విశాఖలోని సిరిపురంలో ఉన్న వీఎంఆర్‌డీఏ భవనంలో జోనల్ జనరల్ మేనేజర్ కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక కార్యాలయం సిద్ధమైందని ఆయన పేర్కొన్నారు.

## కూటమి పాలనలో అడ్డూ అదుపు లేకుండా పేకాట డెన్‌లు’

చంద్రబాబు పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ మండిపడ్డారు. సోమవారం ఆయన తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గంజాయి, మద్యంతో యువత జీవితాలను రోడ్డున పడేశారని.. అనధికార క్లబ్‌లు నిర్వహిస్తూ కోట్ల బిజినెస్ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.“2014-19లో కాల్ మనీ రాకెట్‌తో మహిళల జీవితాలను నాశనం చేశారు. ఇప్పుడు విచ్చవిడిగా ఏపీలో క్యాసినోలను నిర్వహిస్తున్నారు. మ్యాంగో బే కల్చరల్ అండ్ రిక్రియేషన్ సొసైటీ వెనుక కూటమి పెద్దల పాత్ర ఉంది. హైకోర్టు అనుమతి ఉందంటూ బోర్డులు కూడా పెట్టారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పోలీసులు, మీడియాను కూడా లోపలకు రానివ్వకుండా అడ్డుకుంటున్నారు.

## నేను ఏ పార్టీలో ఉంటే వారిదే విజయం: దానం

తెలంగాణలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల నేపథ్యంలో ఎమ్మెల్యేలపై స్పీకర్ విచారణ కొనసాగుతున్న వేళ తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నట్టు దానం కుండబద్దలు కొట్టారు. అంతేకాకుండా.. తాను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ గెలుస్తుందంటూ జోస్యం చెప్పారు.ఎమ్మెల్యే దానం నాగేందర్ మీడియాతో మాట్లాడుతూ.. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎవరు ఏ పార్టీలో ఉన్నారో నాకు తెలియదు. నేను మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించబోతున్నాం. ఎంఐఎంతో కలుపుకుని కాంగ్రెస్ 300 డివిజన్లలో గెలుస్తుంది. గ్రేటర్ హైదరాబాద్‌వ్యాప్తంగా 300 డివిజన్లలో తిరుగుతాను. కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరిస్తాను. నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ గెలుస్తుంది అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అయితే, స్పీకర్ విచారణ జరుగుతున్న సమయంలో దానం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇప్పటి వరకు స్పీకర్‌కు వివరణ ఇవ్వని దానం. కాగా, దానం నాగేందర్ రాజీనామాకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే ఇలా వ్యాఖ్యలు చేసినట్టు సమాచారం.

# అప్పటికల్లా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, రెగ్యులర్ ఉద్యోగుల వివరాలివ్వాలి

స్పష్టం చేశారు. పది రోజులకోమారు విధిగా ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. అధికారులు, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోతే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా ఫలితాలు ఆశించిన స్థాయిలో ఉండవని అన్నారు. మంగళవారం సచివాలయంలో సీఎస్ కె.రామకృష్ణారావుతో కలిసి అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, సీఎంవో కార్యదర్శులతో దాదాపు 3 గంటలకు పైగా ఆయన సమావేశమయ్యారు. పలు సూచనలు చేయడంతో పాటు.. ప్రభుత్వం రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూనే.. రాబోయే కాలంలో మరింత ముందుకు వెళ్లేందుకు దిశానిర్దేశం చేశారు. ‘గడిచిన రెండేళ్లలో ప్రజా ప్రభుత్వం కొన్ని విజయాలు సాధించింది. భవిష్యత్తు కోసం మరిన్ని ప్రణాళికలు రూపొందించింది. గతంలో ఇంధన, విద్య, నీటిపారుదల, ఆరోగ్య, పర్యాటక శాఖలకు ఒక విధానం అంటూ లేకపోవడంవల్ల సమస్యలు ఉత్పన్నం అయ్యాయి. ఈ సమస్యలను గుర్తించి కీలకమైన శాఖలకు నిర్దిష్ట విధానాలను తీసుకువచ్చాం. శాఖలతో పాటు రాష్ట్రానికి ఒక దిశ, విధానం ఉండాలన్న ఉద్దేశంతో‘ ‘తెలంగాణ రైజింగ్%-%2047’ విజన్ డాక్యుమెంట్‌ను ఇటీవల విడుదల చేశాం. విజన్ అంటే కేవలం ప్రచారానికే పరిమితమనే అపోహను తిప్పికొట్టేలా, విజన్‌లో ఉన్న ప్రతి అంశం అమలు చేసేందుకు అధికారులు వెంటనే నడుం బిగించాలి. ఎంత గొప్ప కార్యాచరణ తీసుకున్నా అధికారుల సహకారం ఉండాలి. వారు జవాబుదారీతనంతో పనిచేయాలి. కార్యదర్శులు సీఎస్‌కు ప్రతి నెలా రిపోర్ట్ సమర్పించాలి. వాటిపై సీఎస్ శాఖల వారీగా సమీక్షలు చేస్తారు. సీఎస్ సమీక్షించి నాకు నివేదిక ఇస్తారు. మూడు నెలలకోసారి నేను సమీక్షిస్తా. సమన్వయం చేసుకుని పనిచేయడం అత్యంత కీలకం. అభివృద్ధి విషయంలో శాఖల మధ్య సమన్వయం చేసుకునేందుకు ఒక మెకానిజం ఏర్పాటు చేసుకోవాలి..’ అని సీఎం చెప్పారు. ‘వివిధ ప్రభుత్వ విభాగాల్లో రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు, పార్ట్‌టైమ్ ఉద్యోగులు 10 లక్షల మంది పనిచేస్తున్నారు. వారికి సంబంధించిన పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కార్యదర్శులు ఇవ్వాలి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు, ఉద్యోగుల భవిష్య నిధికి జమ అయ్యే నిధులు, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల అధిపతులు క్షుణ్ణంగా పరిశీలించాలి. ఈ ప్రక్రియను జనవరి 26 లోగా పూర్తి చేయాలి. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీల్లేదు. జనవరి 26వ తేదీలోగా అద్దె భవనాలు ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలి. ఖాళీ భవనాలు అందుబాటులో లేకపోతే, అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించాలి. ఖాళీ స్థలాల్లో సొంత భవనాల నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలి. నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలి. రాష్ట్రంలో ఉన్న 113 మున్సిపల్ ఆఫీసులకు సొంత భవనాలున్నాయా? ఎక్కడెక్కడ అద్దె భవనాలున్నాయి.. వెంటనే గుర్తించి నివేదిక అందించాలి. ప్రజలకు సేవలందించే ఆఫీసులు పట్టణాల్లో అందరికీ అందుబాటులో ఉండేలా కొత్త భవనాలు నిర్మించాలి. ఇతర విభాగాలు, శాఖలకు చెందిన భవనాలు ఖాళీగా ఉంటే వాటిని వినియోగించుకోవాలి. ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ హాస్టళ్లు, అంగన్వాడీలు అన్నింటికీ సొంత భవనాలు ఉండేలా వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలి. అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుంది..’ అని ముఖ్యమంత్రి అన్నారు. ‘కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల (సీఎస్ఎస్) నుంచి వచ్చే నిధులను అన్ని శాఖలు సద్వినియోగం చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు వాటాగా చెల్లిస్తే, కేంద్రం దాదాపు 60 శాతం ఈ పథకాలకు నిధులు ఇస్తోంది. ఈ పథకాలతో దాదాపు రూ.3 వేల కోట్లు తెచ్చుకునే వీలుంది. అందుకు వీలుగా అన్ని శాఖలు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వ విభాగాలతో సంప్రదింపులు జరపాలి. సీఎస్ఎస్ నుంచి వచ్చే నిధులకు అవసరమైన రాష్ట్ర వాటాను ఆర్థిక శాఖ ఎప్పటికప్పుడు విడుదల చేయాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతులు, వివిధ విభాగాలకు సంబంధించి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలి. వాటి పురోగతిని ప్రతి వారం సమీక్షించుకోవాలి.

# నిర్దేశిత గడువులోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజెంటేషన్ ద్వారా క్వాంటం ప్రోగ్రామ్‌లోని కీలక అంశాలను వివరించిన సీఎం, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఉన్నట్లే.. భారత్‌కు క్వాంటం వ్యాలీగా అమరావతి

25 ఏళ్ల క్రితమే ఐటీ విజన్ రూపొందించి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేసిన చంద్రబాబు, అదే తరహాలో ఇప్పుడు క్వాంటం రంగంలోనూ ముందడుగు వేస్తున్నామని చెప్పారు. అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఉన్నట్లే, భారత్‌కు క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతామని ప్రకటించారు. విజ్ఞానం భారతీయుల డీఎన్ఏలోనే ఉందని, క్రీస్తుపూర్వం 2500 నాటికే అర్బన్ ప్లానింగ్, జీరో ఆవిష్కరణ, అడ్వాన్స్ అస్ట్రానమీ వంటి రంగాల్లో భారత్ ప్రపంచానికి దారి చూపిందని వివరించారు.ఒకప్పుడు ప్రపంచ జీడీపీలో 40 శాతం వాటా భారత్‌దేనని, ‘బంగారు పిచ్చుక’గా పేరొందిన దేశం ఇప్పుడు ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. హరిత విప్లవం, పారిశ్రామిక విప్లవం తర్వాత టెక్నాలజీ ఆధారిత సేవల రంగంలో భారత్ విప్లవం సాధించిందని చెప్పారు. గూగుల్‌కు సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్‌కు సత్య నాదెళ్ల, ఐబీఎంకు అరవింద్ కృష్ణ వంటి భారతీయులే నాయకత్వం వహించడం దేశ ప్రతిభకు నిదర్శనమన్నారు.ఏపీ అభివృద్ధి ప్రణాళికలను వివరించిన సీఎం, అమరావతిని నాలెడ్జ్ ఎకానమీ, క్వాంటం వ్యాలీగా, తిరుపతిని స్పేస్ సిటీగా, విశాఖను డేటా సెంటర్ల గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. వచ్చే రెండేళ్లలో అమరావతిలోనే క్వాంటం కంప్యూటింగ్ పరికరాల ఉత్పత్తి ప్రారంభిస్తామని, లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయడమే లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే క్వాంటం స్కిల్ ప్రోగ్రామ్‌కు 54 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం యువత ఆసక్తికి నిదర్శనమన్నారు.క్వాంటం కంప్యూటింగ్ వైద్యం, విద్యుత్, వ్యవసాయం, వాతావరణ అంచనాలు, మెటీరియల్స్ డిస్కవరీ వంటి రంగాల్లో మానవాళికి విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని చెప్పారు. ఏపీ నుంచి ఎవరైనా నోబుల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు ఇస్తామని గతంలో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసిన సీఎం.. క్వాంటం టెక్నాలజీ ద్వారా దీనిని ఎవరైనా అందిపుచ్చుకుంటే వారికి వందకోట్లు ఇస్తామన్నారు. ‘ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్’ను భారతీయులు అందిపుచ్చుకోవాలని, ఏపీ ఏ టెక్నాలజీ విప్లవానికైనా నాయకత్వం వహిస్తుందన్నారు. విద్యార్థులు ఈ విజన్‌ను అందిపుచ్చుకుంటే భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రైతులకు ప్రయోజనం చేకూరేలా రబీ - ఖరీఫ్ - రబీ పంటలకు సంబంధించిన క్యాలెండర్‌ను రూపొందించాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. పంటల హార్వెస్టింగ్, మార్కెటింగ్ ప్రక్రియలు సక్రమంగా జరిగేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు.సచివాలయంలో ధాన్యం సేకరణ, వివిధ పంట ఉత్పత్తుల మార్కెటింగ్‌పై నిన్న ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రబీ- ఖరీఫ్- రబీ సీజన్లలో ఏయే పంటలు వేయాలి, రైతులకు ఏది లాభదాయకం అనే విషయాలపై రైతుల్లో అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. పంట ఉత్పత్తుల నాణ్యతను పెంచడంతో పాటు, కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు తగిన సూచనలు ఇవ్వాలని అన్నారు.కోల్డ్ చైన్ వ్యవస్థతో పాటు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు ఉత్పత్తులను తరలించేందుకు, వాటి ప్రాసెసింగ్‌పై దృష్టి సారించాలని సీఎం సూచించారు.

# గత ప్రభుత్వ అవినీతి ఒక్కొక్కటిగా బయటకు వస్తుంది

రోడ్లలో అవసరమైన మరమ్మతులు చేపట్టమన్నారు. అందులో 19,672 కి.మీ. రోడ్లను గుంతలు లేకుండా చేసేందుకు 3,516 ప్రాజెక్టులు ప్రారంభించామన్నారు. ఇప్పటికే 1,991 కి.మీ. రోడ్ల పనులు పూర్తయ్యాయని, మిగతావన్నీ సంక్రాంతి నాటికి లేదా జనవరి నెలాఖరుకు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.అలాగే సైక్లోన్ మోంతా కారణంగా దెబ్బతిన్న 4,794 కి.మీ. రోడ్లు, 311 కల్వర్టులు, బ్రిడ్జిల మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. తుఫాను వలన సుమారు రూ.3,432 కోట్ల నష్టం జరిగిందని అంచనా వేసి కేంద్రం నుంచి రూ.900 కోట్ల సహాయం కోరుతున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో రాష్ట్ర హైవేల్లో 10,200 కి.మీ. రోడ్లను పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని అన్నారు. టోల్ రేట్లు ప్రజలకు భారం కాకుండా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు.జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ)లో అనేక అవినీతి కార్యక్రమాలు జరిగాయని.. అన్ని ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. బుధవారం అమరావతిలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. స్వామి వారి లడ్డు ప్రసాదం తయారీలో వినియోగించిన కల్తీ నెయ్యి వ్యవహారంలో సైతం సంచలన విషయాలు బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే భక్తులనే కాకుండా.. దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులను కూడా అనేక ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. అంతేకాదు.. తిరుమల వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పించే విషయంలో కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందంటూ మండిపడ్డారు.టీటీడీ చైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి ఉన్న సమయంలో అనేక అక్రమాలు జరిగాయని ఆరోపించారు. నేడు ఆయన నేడు బయటకు వచ్చి ఎటువంటి అక్రమాలు జరగలేదని చెప్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వ పాలనలో అన్నప్రసాదంలో కానీ, వసతి విషయంలో కానీ అక్రమాలన్నీటిని బయటకు తీస్తున్నామని మంత్రి జనార్దన్ రెడ్డి వివరించారు. డిసెంబర్ 30వ తేదీన వైకుంఠ ఏకాదశి అని.. ఆ రోజు 90 శాతానికి పైగా సామన్య భక్తులకు సౌకర్యాలు కల్పించాలనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు.అలాగే, లడ్డు ప్రసాదం తయారీకి వినియోగిస్తున్న నెయ్యిని కూడా అన్ని పరీక్షలు నిర్వహించి తరువాతే లడ్డు తయారీకి ఉపయోగిస్తున్నామని వివరించారు. ఇవన్నీ చూసి ఓర్వలేక.. పత్రికల ద్వారా తిరుమలపై అసత్య ప్రచారాలు చేయిస్తున్నారంటూ వైసీపీ నాయకులపై మండిపడ్డారు. దేవుడి మీద నమ్మకం లేని భూమన కరుణాకర్ రెడ్డికి టీటీడీ పదవిని కట్టబెట్టడమే గత ప్రభుత్వ తప్పు అని ప్రజలందరూ అనుకుంటున్నారని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని.. ఇది చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. ఇటీవల విశాఖపట్నం వేదికగా నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రాష్ట్రానికి కోట్లాది రూపాయల పెట్టుబడులుగా వచ్చాయన్నారు. దీంతో దేశం మొత్తం ఆంధ్రరాష్ట్ర పురోగతి చూస్తుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.నింగిలోకి దూసుకెళ్లింది. అమెరికాకు చెందిన ఏఎస్టీ స్పేస్‌మొబైల్ సంస్థ రూపొందించిన అత్యంత భారీ కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్-2 ను ఇది విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. మొత్తం మూడు దశల్లో 15 నిమిషాల్లో ఈ ప్రయోగం సక్సెస్ అయింది. ఈ విజయంతో ఇస్రో వాణిజ్య ప్రయోగంలో చరిత్ర సృష్టించింది.భారత అంతరిక్ష రంగంలో ఇస్రో సాధించిన అద్భుత విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. అమెరికాకు చెందిన ‘బ్లూబర్డ్ బ్లాక్-2’ ఉపగ్రహాన్ని ఎల్‌వీఎం3-ఎం6 రాకెట్ ద్వారా విజయవంతంగా ప్రయోగించడం భారత అంతరిక్ష ప్రస్థానం లో ఒక గర్వకారణమైన మైలురాయి అని ఆయన అభివర్ణించారు.

# టీడీపీ-జనసేన దుష్ప్రచారం ఆర్బీఐ నివేదికతో బట్టబయలు

(జీవీఏ- (గ్రాస్ వ్యాల్యూ యాడెడ్)తో ఆర్బీఐ (రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా) ఈ నెలలో విడుదల చేసిన నివేదికలోని గణాంకాలను ఉటంకిస్తూ విష ప్రచారాన్ని ఎండగట్టారు. ఆ నివేదికలో పేర్కొన్న అంశాలను జత చేస్తూ.. ‘సత్యమేవ జయతే’ హ్యాష్ ట్యాగ్‌తో సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో మంగళవారం పోస్టు చేశారు.ఆ పోస్టులో వైఎస్ జగన్ ఏమన్నారంటే.. “టీడీపీ, జనసేన పార్టీల నేతలు ఎన్నికల ముందు, ఇప్పుడూ పనిగట్టుకుని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఏపీ బ్రాండ్ దెబ్బతిందని, ఫలితంగా పెట్టుబడిదారులు రాష్ట్రం వదిలి వెళ్లిపోయారంటూ విమర్శలు చేస్తున్నారు. అంతే కాకుండా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పారిశ్రామికాభివృద్ధి జరగలేదంటూ పచ్చి అబద్ధాలు వల్లె వేస్తున్నారు. టీడీపీ, జనసేన నేతలు చెబుతున్న దాంట్లో వాస్తవం ఉంటే తయారీ, పరిశ్రమల రంగంలో రాష్ట్రం పని తీరు దయనీయంగా ఉండేది.కానీ.. వాస్తవాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. తయారీ, పరిశ్రమల రంగంలో స్థూల విలువను జోడిస్తూ ఆర్బీఐ ఈ నెల విడుదల చేసిన గణాంకాలను పరిశీలిస్తే ఇది స్పష్టమవుతుంది. తయారీ రంగం వృద్ధిలో దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్.. దేశ వ్యాప్తంగా ఐదో స్థానంలో ఉంది. పారిశ్రామికాభివృద్ధిలో దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్.. దేశ వ్యాప్తంగా ఎనిమిదో స్థానంలో ఉంది. ఇప్పుడు చెప్పండి.. 2019%-%24 మధ్య ఏపీ బ్రాండ్ దెబ్బతిందా? సమర్థవంతమైన నాయకుత్వం వల్ల ఇంతకుముందెన్నడూ చూడని ఆర్థిక పురోగతిని చూశామా? టీడీపీ, జనసేన అబద్ధాల దుష్ప్రచారాన్ని ఎక్స్ వేదికగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బట్టబయలు చేశారు. టీడీపీ, జనసేన అసత్య ప్రచారాన్ని మరోసారి ఆయన ఎండగట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై కూటమి సర్కార్ చేస్తోన్న తప్పుడు ప్రచారాన్ని వైఎస్ జగన్ బయటపెట్టారు. ఆర్బీఐ గణాంకాలను చూపుతూ కూటమి ప్రభుత్వానికి వైఎస్ జగన్ సూటి ప్రశ్నలు వేశారు. “వైఎస్సార్‌సీపీ హయాంలో ఏపీ బ్రాండ్ దెబ్బతిందంటూ తప్పుడు ప్రచారం చేశారు. అదే నిజమైతే ఆర్బీఐ విడుదల చేసిన గణాంకాలు భిన్నంగా ఎందుకున్నాయి?. ఆర్బీఐ గణాంకాలు చూస్తే వైఎస్సార్‌సీపీ పనితీరు ఏంటో తెలుస్తుంది.2019-24 మధ్య ఉత్పత్తి రంగంలో ఏపీ దక్షిణ భారత్‌లో నెం.1. యావత్ దేశంలోనే ఐదో స్థానంలో నిలిచింది. 2019-24 మధ్య ఏపీ పారిశ్రామిక రంగంలో పురోగతి. దక్షిణ భారత్‌లో నెం.1, యావత్ దేశంలో 8వ స్థానం. మరి దీన్ని బ్రాండ్ ఏపీ నాశనం అంటారా?. లేక సమర్థవంతమైన నాయకత్వం ద్వారా రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందింది అంటారా? సత్యమేవ జయతే“ అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

# దేశీయ వ్యవస్థలను బీజేపీ ఆయుధాలుగా మార్చుకుంది

అణచివేయడానికి ఆయుధాలుగా వాడుతున్నారని మండిపడ్డారు.బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలోని మేధో సంస్థలు, దర్యాప్తు ఏజెన్సీలపై దాడి జరుగుతోందని రాహుల్ ఆరోపించారు. “బీజేపీ నేతలపై ఈడీ, సీబీఐలలో ఒక్క కేసు కూడా ఉండదు. కానీ, ఎవరైతే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారో, వారిపైనే రాజకీయ కేసులు బనాయిస్తున్నారు. ఒక వ్యాపారవేత్త కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే, వెంటనే బెదిరింపులు వస్తున్నాయి. దేశ వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేయడం లేదు” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ ఈ సంస్థలను నిర్మించిందని, వాటిని దేశ ఆస్తులుగా చూసిందే తప్ప, పార్టీ సొత్తుగా భావించలేదని ఆయన గుర్తు చేశారు.భారత్‌లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందన్న రాహుల్.. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల దొంగతనం జరిగిందని మరోసారి ఆరోపించారు. హర్యానాలో కాంగ్రెస్ గెలిచినప్పటికీ ఫలితాలను మార్చేశారని, మహారాష్ట్ర ఎన్నికలు కూడా పారదర్శకంగా జరగలేదని ఆయన విమర్శించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు, డూప్లికేట్ ఎంట్రీలపై ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించినా స్పందన లేదని, భారత ఎన్నికల యంత్రాంగంలో లోపాలు ఉన్నాయని దుయ్యబట్టారు.ప్రధాని మోదీ ఆర్థిక నమూనా విఫలమైందని, అది డెడ్ ఎండ్‌కు చేరుకుందని రాహుల్ వ్యాఖ్యానించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న విధానాలు భారతీయుల మధ్య విద్వేషాలను పెంచి, సామాజిక ఉద్రిక్తతలకు దారితీస్తాయని ఆయన హెచ్చరించారు. ఇది కేవలం రాజకీయ పోరాటం మాత్రమే కాదని, రెండు భిన్నమైన ఆలోచనా విధానాల మధ్య జరుగుతున్న పోరాటమని ఆయన అభివర్ణించారు.ఐదు రోజుల జర్మనీ పర్యటనలో భాగంగా రాహుల్ గాంధీ బెర్లిన్‌లోని ప్రవాస భారతీయులతో సమావేశమయ్యారు. అలాగే జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిచ్ మెర్జ్‌తో పాటు మాజీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్, వైస్ ఛాన్సలర్ లార్స్ క్లింగ్‌బీల్‌లను కలుసుకున్నారు. పర్యటనలో భాగంగా బీఎండబ్ల్యూ ఫ్యాక్టరీని సందర్శించిన ఆయన, భారతదేశంలో ఉత్పాదక రంగాన్ని ఎలా బలోపేతం చేయాలనే అంశంపై అక్కడి ప్రతినిధులతో చర్చించారు.జర్మనీలోని బెర్లిన్‌లో గల హెర్టీ స్కూల్ విద్యార్థులతో జరిగిన సమావేశంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. అందరికీ సమాన హక్కులు కల్పించే భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడమే బీజేపీ ప్రధాన లక్ష్యమని ఆయన ఆరోపించారు. రాష్ట్రాల మధ్య, భాషల మధ్య, మతాల మధ్య ఉన్న సమానత్వ భావనను దెబ్బతీస్తూ, రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను బీజేపీ కాలరాస్తోందని రాహుల్ గాంధీ విమర్శించారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఒక గంట నిడివి గల వీడియోను విడుదల చేసింది.ప్రపంచంలో భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, ఇది కేవలం భారతీయుల ఆస్తి మాత్రమే కాదని, ప్రపంచ సంపద అని రాహుల్ అభివర్ణించారు.

# హరీష్ రావు లాగా మాకు ఆ అలవాట్లు లేవు

నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్రెటేరియట్‌లో మంత్రి మీడియాతో మాట్లాడారు. తమ ప్రభుత్వంలో పాలమూరు-రంగారెడ్డికి రూ.7వేల కోట్లు ఖర్చు చేశామని.. వాటి లెక్కలు చెప్తామని అన్నారు. తాము వచ్చాక రెండేళ్లలో ప్రాజెక్టు కోసం 67 లక్షల క్యూబిక్ మీటర్ల ఎర్త్ వర్క్ జరిగిందని.. 7 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రిట్ వర్క్ జరిగిందన్నారు. 9 కిలోమీటర్ల ప్రెజర్‌మేన్స్ లెన్త్ చేశామని.. వారి హయాంలో ఒక్క పంపు ఇన్‌స్టాలేషన్ చేయగా. తాము మరో 11 పంపుల ఇన్‌స్టాలేషన్ చేశామని వెల్లడించారు. అనుమతుల మీదా అన్నీ అబద్ధాలు చెప్పారని.. హైడ్రాలజీ అనుమతి లేదని.. పర్యావరణ క్లియరెన్స్ లేదని అన్నారు. ఏం సాధించకున్నా ఎలా మాట్లాడుతున్నారో వారికే తెలియాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి పనులు 90 శాతం పనులు పూర్తి చేశామని కేసీఆర్ అంటున్నారని.. అసలు వారి హయాంలో జరిగిన పనులు 30 నుంచి 40 శాతం మాత్రమేనని వెల్లడించారు.తమ హయాంలో తట్టెడు మట్టి తీయలేదని కేసీఆర్, హరీశ్ అంటున్నారని.. బీఆర్ఎస్ హయాంలో రూ.27వేల కోట్లు పెట్టి ఎన్ని ఎకరాలకు నీరిచ్చారని ప్రశ్నించారు. ఒక్క పంపు ఆన్ చేసి మళ్లీ బంద్ పెట్టారని తెలిపారు. అంతేకాకుండా వాళ్ల హయాంలోనే ఈ ప్రాజెక్టు రివైజ్డ్ కాస్ట్ సెంట్రల్ వాటర్ కమిషన్‌కు డీపీఆర్ రూ.55,086 కోట్లుగా ఇచ్చారని చెప్పారు. అలాగే.. పూర్తిస్థాయిలో ఆయకట్టు కాలువల భూ సేకరణకు కూడా ప్రొవిజనల్ ఇవ్వలేదని.. వీటికి 3,150 కోట్లు అదనంగా పొందుపరిచారని.. ఇంకా 30 ఎకరాల భూ సేకరణ చేయాల్సి ఉన్నదని స్పష్టం చేశారు.

## గట్టుప్పల్ సర్పంచ్ కు ఘన సత్కారం...!



**గట్టుప్పల్ మండలం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** గట్టుప్పల్ గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన నామాని జగన్నాధం, గట్టుప్పల్ కురుమ సంగం అధ్యక్షుడు కుండే సత్తయ్య ఆధ్వర్యంలో సర్పంచ్ నామాని జగన్నాధం ఉపసర్పంచ్ ఖమ్మం లక్ష్మయ్య, నల్గొండ డీసీసీ ఉపాధ్యకులు దండు యాదగిరి రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు సర్పంచ్ నామాని జగన్నాధం, మాట్లాడుతూ 10 వ వార్లో ఉన్న సమస్యలు రోడ్లు, డ్రైనేజీ రోడ్ పక్కన ఉన్న కంప చెట్లను తొలగిస్తారని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ కుండే శ్రీశైలం, చెళోజి కుండే మల్లేష్, కురుమ సంగం నాయకులు కుండే చిన్న సత్తయ్య, బాలయ్య, వెంకటేష్,సత్యనారాయణ, చంద్రయ్య, మురళి, రాజు, మాజీ వార్డ్ మెంబెర్ బండారు వెంకటేష్, శ్రీశైలం, మందుల, నరేష్, శంకర్, కాస యాదయ్య, బోడిశే వెంకటేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...

## 28 న హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఊరేగింపు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 28న ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు బాశెట్టి నాగేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయ్యప్ప స్వామివారి ఊరేగింపులో పాల్గొని ఐఎఫ్ఎస్సి స్వాములకు, వారి మాత స్వాములకు ఏకరూప ధోతి, పంచ, మాత స్వాములకు ఏకరూప చీరలు అరికెల మంజుల నందకుమార్ అందజేయడం జరుగుతుందని అన్నారు. 28వ తేదీ సాయంత్రం జరగబోయే అయ్యప్ప స్వామి ఊరేగింపులో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకొని అనంతరం ఆలయం ఆవరణలో అల్పాహారం చేయగలరని భక్తులకు తెలిపారు.

## ఎంపీడీఓ బండారు యాదగిరికి 'ఉత్తమ ప్రతిభ' అవార్డు...!




**చండూరు మండలం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** చండూరు ఎంపీడీఓ యాదగిరిని జిల్లా స్థాయి పురస్కారం వరించింది. సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విశేష సేవలందించినందుకు గాను మంగళవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీపీఓ వెంకయ్య చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో యాదగిరి చూపిన చొరవను అధికారులు కొనియాడారు. జిల్లా స్థాయి అవార్డు సాధించిన ఎంపీడీఓను మండల అధికారులు, కార్యాలయ సిబ్బంది అభినందనలతో ముంచెత్తారు...

## సన్ షైన్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు...!







**నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని సన్ షైన్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఆహ్లాదకర వాతావరణంలో క్రిబ్ మరియు క్రిస్మస్ ట్రీ అలంకరణలతో మరియు శాంతా క్లాస్ వేషధారణలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల కు బహుమతులను అందిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో చిన్నారులు న ృత్య రూపకాల ద్వారా క్రిస్మస్ యొక్క జననము గురించి వివరించారు. అదేవిధంగా పాటలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న గారు మాట్లాడుతూ జీసస్ యొక్క జీవన విధానం నిరాడంబరంగా అందరికీ ఆచరణీయంగా ఉన్నదని అన్నారు. సర్వ మతాలలో దేవుడు గొప్పవాడని, అందరూ దైవభక్తి కలిగి ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ గారు, ప్రిన్సిపల్ రవికాంత్, వినయ్, స్వప్న మేరీ, నిరీక్షణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## చీకట్లో బ్యాంక్ ఆఫ్ బరోడా.. కస్టమర్ల ఆందోళన



**సూర్యాపేట, డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని గాంధీ బొమ్మ పక్కనే ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖలో శుక్రవారం ఉదయం సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఉదయం 10:30 గంటల నుంచి బ్యాంక్‌లో విద్యుత్ సరఫరా లేకపోవడంతో బ్యాంకు కార్యకలాపాలు అస్తవ్యస్తంగా మారాయి. వివిధ అవసరాల కోసం బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులు తీవ్ర అసౌకర్యానికి గురై ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంక్ మేనేజర్ స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో సమస్యపై స్పష్టమైన సమాధానం చెప్పే బాధ్యతాయుత అధికారి ఎవరు లేకపోవడం కస్టమర్ల అసంత ృప్తిని మరింత పెంచింది. నగదు లావాదేవీలు, ఖాతా సంబంధిత పనులు, ఇతర బ్యాంకింగ్ సేవల కోసం ఉదయం నుంచే బ్యాంకుకు వచ్చిన వారు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. బ్యాంకు పై అంతస్తులో జరుగుతున్న నిర్మాణ పనుల కారణంగా కరెంట్ వైర్లు తెగిపోయినట్లు సమాచారం. అంతేకాకుండా ఇన్వర్టర్ సౌకర్యం కూడా లేకపోవడంతో బ్యాంకు ఆవరణ మొత్తం చిమ్మ చీకట్లో మునిగిపోయింది. దీంతో కంప్యూటర్ వ్యవస్థలు పనిచేయక, సిబ్బంది కూడా సేవలు అందించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిపై కస్టమర్లు తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేస్తూ, బ్యాంకు నిర్వాహకులు వెంటనే స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని, ఇన్వర్టర్ వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి బ్యాంకింగ్ సేవలు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. బ్యాంకు వంటి కీలక సంస్థలో ఈ తరహా నిర్లక్ష్యం తగదని పలువురు కస్టమర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఆటా మెగా ఆరోగ్య శిబిరం







**సూర్యాపేట, డిసెంబర్ 24,(అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం అనంతారం గ్రామంలో సామా రిందా రెడ్డి ఆధ్వర్యంలో అమెరికా తెలుగు సంఘం (ఆటా) వారు నిర్వహించిన ఆటా మెగా ఆరోగ్య శిబిరం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివ ృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంతారం గ్రామంలో నూతనంగా నిర్మించబడిన శ్రీదేవి%--%భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి పటేల్ రమేష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించిన ఆయన, అక్కడ ఏర్పాటు చేసిన వైద్య సేవలు, సదుపాయాలపై సంత ృప్తి వ్యక్తం చేస్తూ వైద్యులు, సిబ్బందిని అభినందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్త ృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, "ఆరోగ్యమే మహాభాగ్యం. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆటా సంస్థ చేపడుతున్న సేవలు ఆదర్శప్రాయమైనవి. అలాగే దేవాలయాల అభివ ృద్ధి ద్వారా ఆధ్యాత్మిక శాంతితో పాటు పర్యాటక అభివ ృద్ధి కూడా సాధ్యమవుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యం, సంస్క ృతి, ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని వర్గాల అభివ ృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ఆటా ప్రతినిధులు, వైద్యులు, సేవా సిబ్బంది మరియు స్థానిక గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు క్రిస్మస్ పండుగ, క్రీస్తు సందేశం అనుసరణీయం!
















కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** జీసస్ ఏనెలలో, ఏ తేదీల్లో జన్మించాడు స్పష్టత లేదు నాలుగవ శతాబ్ది మధ్యభాగం నాటికల్లా పశ్చిమ క్రైస్తవ చర్చి క్రిస్మస్ డిసెంబర్ 25వ తేదీన వ తేదీన ఈ క్యాలెండర్ అనుసరించి నిర?యించాలనే విషయంలో తూర్పు క్రైస్తవ ల్లో కొందరికి, జూలియన్ క్యా లెండర్ వైఫ్ ఉన్న మొగ్గుతో సరిగ్గా ఏ తేదీన జన్మించాడు అదే తేదీన పండుగ జరుపు కోవాలని క్రిస్మస్ కు ప్రధాన కారణం దేవుడు మానవ రూపంలో మానవజాతి పాపాలను తొలగించడానికి వచ్చాడన్న కారణంగా క్రిస్మస్ జరుపుకోవాలని ,అదే క్రీస్తు పండుగ ఉద్దేశమని వాదన ఉంది.క్రిస్మస్ పండుగ నిర్వ హణ లో కొన్ని పాత, కొత్త పద్ధతులను అనుసరిస్తారు. కొన్ని లౌకిక పద్ధతులను కూడా అనుసరిస్తారు .ఆధునిక ప్రాంతాల్లో బహుమతులు ఇవ్వడం,డిసెంబర్ 1 నుంచి లెక్కించడం ఆకు పచ్చని ఆకులతో రింగు తయారు చేసి కానీ, 5 కొవ్వొత్తుల ను వెలి గించడం క్రిస్మస్ రోజు సంగీ తం, గీతలాపన, క్రిష్టింగల్ అనే కొవ్వతిని వెలిగించడం, క్రీస్తు జననానికి సంబంధించిన ప్రార్థనలు,అలంకరణలు ప్రదర్శించడం జరిగింది. దీనికి తోడు ఒకదానికి ఒక్కటీసంబం ధంలేని శాంతా క్లాజ్ ప్రదర్శన సైంట్ నికోలాస్ వంటి పాత్ర, పిల్లలకు బహుమతులు ఇవ్వడం వివిధ సంస్క ృతలతో కూడిన జానపద కథల్లో క్రిస్మస్ బాగమయింది .బహుమతులు ఇవ్వడం అలంకరణ చేయ డం తో ఆర్థిక లావాదేవీలు పెరుగుతున్నాయి. పలు దేశా ల ఆర్థిక వ్యాపార అభివ ృద్ధికి ఈ ప్రక్రియలు మూలములకు విస్తరించాయి క్రీస్తు చెప్పిన క్ష మ గుణం, ప్రేమ, పరిశుద్ధ మా నవతావాదం పగవాన్ని ప్రేమిం చే తత్వం విస్త ృతం అవ్వాలి. మహాత్మాగాంధీ జీవితం పై క్రీ స్తు బోధనలుప్రభావితంచూపా యి నేటి ప్రపంచ సమస్యల పరిష్కారానికి ఏసుప్రభు అం దించిన ప్రేమ తప్పని అనుస రణీయం.కరుణక్షమగుణం,పాపులను క్షమించుట తన రక్తం తో శు ద్ధి చేసి ప్రపంచాన్ని నడి పించడమే క్రీస్తు బోధనలు ఉద్దేశం.

## ఆయన అలుపెరుగని దేశభక్తుడు!నేడు సుపారిపాల న దినోత్సవం

కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఆయన ఒక కవి ,వక్త, జనసంఘ్ వ్యవస్థాపకుడు. భారతీయ జనతాపార్టీ వ్యవస్థపక అధ్యక్షుడు.అతి వాద ముద్ర ఉన్న,హిందుత్వ ముద్ర ఉన్న కూడా ఆయన మితవాదిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గ్వాలి యర్లోపుట్టిన అటల్ బిహారీ వాజ్పేయి చదువులోను ది ట్ట .క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు శిక్షణను అనుభ వించారు. మొదట 2 వ లోకసభలో ప్రాతినిధ్యం పొంది 3,9 వ లోకసభలు మినహాయించి 14 వ లోకసభ వరకు ప్రాతిని త్యంవహించారు.రెండుపార్యాయలు ప్రాతినిత్యం తో పాటు మురార్జీ దేశాయి ప్రభుత్వం లో విదేశాంగ శాఖ మంత్రిగా పనిచేసి ఐక్యరాజ్య సమితి లో సాధారణ సభలో మొట్టమొదటి సారి హిందీలో ప్రసంగించి ఖ్యాతి గడించారు.1996 లో ప్రధాని గా బాధ్యతలు చేప ట్టిన ఒక్క ఓటు తేడాతో ఓడిపోయి పదమూడు రోజులకే పదవి కోల్పోయినాడు. 1998 లో 13 నెలలు ప్రధానిగా పని చేసి అప్పటి ఎ ఐ. డి.ఎం కె మద్దతు ఉపసంహరణ తో పదవి కోల్పోయిన 1999 లో ఎన్. డి.ఏ కూటమి ఆద్వ ర్యం లో ప్రధాని పదవి చేపట్టి అనేక సంస్కరణలు తెచ్చారు. అందులో గ్రామీణ సాడక్ యోజన,అంతర్జాతీయ ఒత్తిడులు ఎన్ని ఉన్నా పోక్రన్ అణు పరీక్షలు విజయవంతంగా నిలిపి అన్వయుధ దేశంగా మల్చినడు. కార్గిల్ విజయం నమోదులో,లాహొర్ బస్ యాత్ర వంటి మైత్రిబంధం పెంచుకోవాలని చూసిన పాకి స్తాన్ కుతంత్రాలు మానలే దు.1994 లో ఉత్తమపార్లమెం టేరియన్ గా అవార్డ్ దక్కడమే కాకుండా మోడీ ప్రభుత్వం భారతరత్న అవార్డును అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ముఖర్జీ స్వయంగా ఇంటికి వెళ్లి అందించారు. హిందీ, ఇంగ్లీష్, సంస్కృత, భాషలో మంచిదిట్ట,దేశ విభజన సమయంలో న్యాయవాద విద్యకు ఆటంకం ఏర్పడింది. అయిన అనారోగ్యంతో క్రియాశీల రాజకీయాల నుండి తప్పుకున్నారు. ఆయన పుట్టిన రోజు డిసెంబర్ 25 న సుపారిపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నారు.ఆయన బ్రహ్మచారి,మచ్చలేని దేశ భక్తుడు.రాజకీయమైన విబే ధాలు తప్ప వ్యక్తిగత శత్రుత్వం లేని అజాత శత్రువు.ఆయన మ ృదు స్వభావి కవి తాత్మకంగా ప్రసంగించి వారు. అతని వాగ్దాటి ముగ్దుడు అయిన నెహ్రూ ఎప్పటికైనా ఈ దేశానికి ప్రధాని అవుతారు అని ఆనాడే కితాబు ఇచ్చారు.ఆయన మరణంలేని భారతీయ ఆత్మ .ఆటల్ జీ కి కూడి భుజం ఎల్.కె అద్వానీ. నేటి బి.జె.పి స్థితి కి నారు పోసి నీరు పోసిం ది వీరు ఇరువురు.

## ఉత్తరప్రదేశ్లో క్రిస్మస్ సెలవులను రద్దు....



**లక్నో డిసెంబర్ 24. (అఖండభూమి న్యూస్):** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో క్రిస్మస్ రోజున కూడా పాఠశాలలు తెరిచి ఉంటాయని అధికారులు ప్రకటించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పాయ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర?యం తీసుకుందని తెలిపారు. విద్యార్థుల హాజరు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఈ నిర?యం సాధారణ క్రిస్మస్ సెలవులకు విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డిసెంబర్ 25 గురువారం నాడు పాఠశాలలు యధావిధిగా పనిచేయాల్సి ఉంటుందని నోటిఫికేషన్ జారీచేసింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఇంతటి నిర?యం తీసుకోవడం ఇదే ప్రథమం అని అన్నారు....

## వార్డు సభ్యులు చిన్న నరసయ్య మృతి...



**రాజపేట డిసెంబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని బూరుగుపల్లి గ్రామపంచాయతీ మూడవ వార్డు సభ్యులుగా ఇటీవల విజయం సాధించిన చింతల చిన్న నరసయ్య అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం నాడు మరణించారు. ఆయన అంత్యక్రియలు బూరుగుపల్లిలో జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల సంపత్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పుర ప్రముఖులు, సామాజిక వర్గాల ప్రతినిధులు, చిన్న నరసయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## గ్రామాల అభివృద్ధి కోసం నిధులు


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి...



**హైదరాబాద్ డిసెంబర్ 24. (అఖండభూమి న్యూస్):** రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివ ృద్ధి చేసుకునేందుకు నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నాడు కొడంగల్ లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా సేవ చేసేందుకు ఇంతకంటే మంచి అవకాశం రాదని అన్నారు. కొత్త సంవత్సరంలో మేజర్ పంచాయతీలకు పది లక్షలు, చిన్న గ్రామాలకు 5 లక్షల చొప్పున ప్రత్యేక అభివ ృద్ధి నిధులు ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రత్యేక నిధులతో గ్రామాలను అభివ ృద్ధి వైపు మళ్ళించడం ద్వారా రాష్ట్రం అన్ని రంగాలలో అభివ ృద్ధి చెందుతుందని అన్నారు. ముందుగా ఆయన కొడంగల్ నియోజకవర్గం లో నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేటీఆర్, కెసిఆర్ వ్యాఖ్యలను తప్పుపట్టారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న వారు రాష్ట్రం కోసం చేసింది ఏమీ లేదని ఆరోపించారు.....

## నేను ముమ్మాటికి కాంగ్రెస్ ఎమ్మెల్యే నే....

దానం స్పష్టం...



**హైదరాబాద్ డిసెంబర్ 24. (అఖండభూమి న్యూస్):** నేను ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేనేనని ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని స్పష్టం చేశారు. తాను ఆ పార్టీ ఎమ్మెల్యేని చెప్పారు. త్వరలో జరగనున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోబోతున్నట్లు జోస్యం చెప్పారు. ఎంఐఎం తో కలిసి కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని భీమా వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు పడుతుందని మిగతా ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ పార్టీ అని చెబుతుండగా, దానం నాగేందర్ మాత్రం కాంగ్రెస్ పార్టీ అని చెప్పడం గమనార్హం....


## రాజీనామా బాటలో నాగేందర్....

స్పీకర్ విచారణ వేళ ఆయన వ్యాఖ్యలకు పెరిగిన ప్రాధాన్యత...



**హైదరాబాద్ డిసెంబర్ 24. (అఖండభూమి న్యూస్):** కిరాయింపు ఎమ్మెల్యేలు ఎవరు ఏ పార్టీలో ఉన్నారో తనకు తెలియదని ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. తాను మాత్రం ఇప్పటికి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని ఆయన వ్యాఖ్యానించారు. స్పీకర్ ఎదుట కిరాయింపులపై విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో దానం చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యత సంచరించుకున్నాయి. ఇప్పటివరకు స్పీకర్కు ఎలాంటి వివరణ ను దానం నాగేందర్ సమర్పించలేదని సమాచారం. ఈ క్రమంలో ఆయన రాజీనామా చేసే దిశగా అడుగులు వేస్తున్నారా అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. స్పీకర్ విచారణ వైపు కొనసాగుతుండగా, మరోవైపు దానం వ్యాఖ్యలు కాంగ్రెస్ శిబిరంలోను ఆసక్తి రేపుతున్నాయి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు....

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు నుండి కీలక సమాచారం సేకరించిన అధికారులు....



**హైదరాబాద్ డిసెంబర్ 24. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆరోపణలు చేసిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను అధికారంలోకి రాగానే ఈ విషయంపై విచారణ జరిపిన విషయం మనందరికీ తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు నుండి స్వాధీనం చేసుకున్న పెన్ డ్రైవ్ లో కీలక సమాచారం ఉందని పలువురి అనుమానం. ఇందులో ప్రముఖ రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, హైకోర్టు జడ్జి వివరాలతో సహా వందల ఫోన్ నెంబర్లు ఉన్నట్లు సిట్ అధికారులు గుర్తించారు. వీటిని ప్రభాకర్ రావు ముందుంచి అధికారులు విచారణ జరుగుతున్నారు. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో అనేక ఆధారాలను ఇప్పటికే ప్రభాకర్ రావు బ ృందం ధ్వంసం చేసిందని సిట్ అధికారులు ఆరోపిస్తున్నారు....

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను తిప్పికొడదాం

విబి జి రామ్ జీ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలి...

గ్రామీణ పేదల ఉపాధి హక్కును పరిరక్షించుకుందాం....

సిపిఎం పిలుపు....




**మోత్కూర్ డిసెంబర్ 24.(అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, గ్రామీణ పేదలకు నష్టం కలిగించే నిర?యాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో వలసలను నివారించి, స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలు చేసిన అనేక పోరాటల ఫలితంగా 2005లో నాకు యూపీఏ ప్రభుత్వం వామపక్షాల మద్దతుతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం తీసుకువచ్చింది అని గుర్తు చేశారు. ఆ పథకంతో గ్రామీణ పేదలకు ఏడాదికి 100 రోజుల పని కల్పించే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుందని అన్నారు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు ఉపాధి హామీ చట్టానికి తూర్పు పొడుస్తూ, నిధులను తగ్గించడంతోపాటు చట్టాల ద్వారా ఉపాధపొందుతున్న గ్రామీణ కూలీల సంఖ్యను సైతం తగ్గిస్తూ, పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యతల నుండి కేంద్ర ప్రభుత్వం తప్పు ఉంటుందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టి బలహీన వర్గాలకు చెందిన నిరుపేద కూలీలకు ఉపాధి కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నీరు గార్చడం సమంజసం కాదని అన్నారు. యూపీఏ ప్రభుత్వంలో రూపొందించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలులో కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10% నిధులు వెచ్చించేవని గుర్తు చేశారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం రూపొందించిన బిల్లులో కేంద్ర ప్రభుత్వ వాటాను 60 శాతానికి కుదించి, రాష్ట్ర ప్రభుత్వాలపై 40 శాతం నిధుల వారాన్ని మోపడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. ప్రస్తుతం తెలంగాణలో నిధుల కొరతతో అల్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం అదనపు బారాలు మోసే పరిస్థితి లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర?యం ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే చేయడమేనని ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి వికసిత భారత్ గ్యారెంటీ ఫర్ రోజుగారి అండ్ అజిత్ కమిషన్ గ్రామీణ్ 2025 (విబిజి రామ్ జీ) గా తీసుకువచ్చి పార్లమెంటులో చర్చ లేకుండానే ప్రజాస్వామ్య సాంప్రదాయాలను తుంగలో తొక్కి, ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం ఇవ్వకుండా బిల్లు ఆమోదించుకున్నారని ధ్వజమెత్తారు. గాంధీ పేరును భరించలేని శక్తులే ఆయన ఆలోచనలతో రూపుదిద్దుకున్న గ్రామీణ పేదల ఉపాధి హామీ హక్కును భరించేందుకు మోడీ ప్రభుత్వం హయాంలో కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఉపాధి హామీ హక్కు పరిరక్షణ కోసం ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, గ్రామీణ పేదలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పిట్టల చంద్రయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం





– పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాధన్ పెరుమాళ్

**కొత్తగూడెం, డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల అభివ ృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాధన్ పెరుమాళ్ అన్నారు.భద్రాద్రి జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా విస్త ృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ...బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే అమలు చేయలేదని ఆరోపించారు.గ్రామ పంచాయతీ ఎన్నికలల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు పరుస్తూ జనరల్ సీట్లలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు పట్టం కట్టిన గ్రామీణ ప్రాంత ఓటర్లకు ధన్యవాదాలు తెలిపిన ఆయన రాబోయే ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో కూడ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు.రానున్న మూడేళ్లలో ప్రజా సంక్షేమ కోసం మరిన్ని పథకాలు అమలు చేస్తామని తెలిపారు. బిజెపి ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేస్తోంది అని మండిపడ్డారు.కాంగ్రెస్ నాయకులను టార్గెట్ చేసుకుని కుట్రలు చేస్తున్నారని,రాజకీయ ప్రతీకారంతో బీజేపీ చేస్తున్న చర్యలను దేశవ్యాప్తంగా ఉన్న ప్రజానీకానికి గమనిస్తుందన్నారు. అధికార బిజెపి తన రాజకీయ ప్రత్యర్థులను అణిచివేయడానికి, విచారణ సంస్థలను వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడుకుంటోందని ఇది రాజ్యాంగ పరిపాలనకు విరుద్ధమన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన అమలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు,కోరం కనకయ్య,జారే ఆదినారాయణ,టీపీసీసీ జనరల్ సెక్రటరీలు నాగా సీతారాములు, మోతుకూరి ధర్మరావు, గ్రంధాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబు,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్,తెలంగాణ రాష్ట్ర నాయకులు ఆళ్ళ మురళి, తూము చౌదరి,కాంగ్రెస్ నాయకులు అర్జున్ రావు,రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు రామ్మూర్తి,గులాం మతిన్, మాజీ కౌన్సిలర్ తలుగు అనిల్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు,వివిధ సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ డిమాండ్....




**భువనగిరి డిసెంబర్ 24. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లతో కార్మికులకు అత్యంత ప్రమాదకరమని సిఐటి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ మల్లికార్జున్ అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కార్మిక వర్గానికి తీరని నష్టాన్ని చేసే లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ యాజమాన్యాల ప్రయోజనాల కోసం సంపద స ృష్టికర్తలైన కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా మార్చే కుట్రలో భాగంగానే నాలుగు లేబర్ కోడ్ల అమలు కోసం నవంబర్ 21న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచుకునే విధంగా యాజమాన్యాలకు ఈ చట్టాల ద్వారా అవకాశం కల్పిస్తూ, నూతన లేబర్ కోడ్లలో స్పష్టంగా పొందుపరిచారని తెలిపారు. కార్మికుల సమ్మె హక్కును, కార్మిక సంఘం ఏర్పాటు చేసుకునే హక్కును ఈ కోడ్ల ద్వారా ప్రశ్నార్థకం చేస్తుందని ఈ సందర్భంగా ఆయన దుయ్యబట్టారు. పర్మినెంట్ అనే విధానం లేకుండా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్ అనే విధానం తీసుకువచ్చి, పని భద్రత లేకుండా చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు. 18 వేల వేతనం దాటితే కార్మికుడు పరిధిలోకి రాడు అని కొత్త నిర్వచనాన్ని తీసుకువచ్చి, కార్మిక వర్గాన్ని దోపిడీ చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. మరోవైపు విద్యుత్ సవరణ 2025 పేరుతో బిల్లు తీసుకువచ్చారని దీనివలన రైతులు సబ్సిడీ పొందే అవకాశం లేకుండా, రాష్ట్రాల హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుచుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని విపిజి రామ్ జి పేరుతో మార్పు చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గతంలో 90% నిధులు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి కేటాయిస్తే, విబి రామ్ జి పేరుతో తీసుకువచ్చిన పథకంలో 60 శాతానికి పరిమితం చేసి, 40 శాతాన్ని రాష్ట్రాలపై రుద్దుతూ ఉపాధి పథకాన్ని క్రమంగా ఎత్తివేసే కుట్రలను బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. భీమా రంగంలో 100% ఎఫ్డిఐలకు వెసులుబాటు కల్పిస్తూ సబ్కా భీమా సబి రక్ష అనే పేరుతో బీమా చట్టాల బిల్లు తీసుకువచ్చిందని తెలిపారు. ఈ బిల్లు ఉద్యోగులకు, లబ్ధిదారులకు అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం బీమా కంపెనీల పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చేటువంటి విధానాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేయడం సమంజసం కాదని అన్నారు. ప్రభుత్వ రంగంలో ఉత్పత్తి అయ్యే న్యూక్లియర్ ను ప్రైవేటు పదం చేసే కుట్రలో భాగంగానే న్యూక్లియర్ సేఫ్టీ ఎకౌంటబిలిటీ, సర్వభౌమాధికారం అనే పేరుతో బిల్లు తీసుకువచ్చారని తెలిపారు. నరేంద్ర మోడీ నేత ృత్వంలోని బిజెపి ప్రభుత్వ విధానాలు కార్మికులు, రైతులు, ఉద్యోగులు, పేద ప్రజలపై ఏకకాలంలో చేస్తున్న దాడుల వివరాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటన ఉద్యమం నిర్మించడం కోసం ప్రజాసంఘాలు సమయతమవుతున్నాయని తెలిపారు. డిసెంబర్ 26న దేశవ్యాప్తంగా జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాలు, జనవరి 19న జరిగే కార్మిక, కర్షక, ఐక్యత ర్యాలీలో కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మోడీ విధానాలను తిప్పికొట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు, మాయ కృష?, దోనూరి నర్సిరెడ్డి, జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, సహాయ కార్యదర్శిలు గొరిగె సోములు, తుర్కపల్లి సురేందర్, చెక్క రమేష్, పొట్ట యాదమ్మ, సిల్వేరు రమకుమారి, పైల్ల గణపతి రెడ్డి, కోశాధికారి ఎండి పాషా, నాయకులు ఆదిమూలం నందీశ్వర్, గంధమల్ల మాతయ్య, మొరిగాడి రమేష్, బూరుగు స్వప్న, చీమకంఢ్ల శ్రీరాములు, రాధారపు మల్లేశం, పోతరాజు జహంగీర్, భత్తుల దాసు, తూటి వెంకటేష్, ఎస్డి ఉమర్, సిహెచ్ శ్రీను, జొన్నకంటి దేవయ్య, కొండే నరసింహ, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు....

# జాతీయ వినియోగదారుల దినోత్సవం





**సూర్యాపేట, డిసెంబర్ 24,(అఖండ భూమి న్యూస్):** "డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా త్వరితగతిన, సమర్థవంతంగా వినియోగదారుల కేసులు సత్వరం పరిష్కరించేందుకు క ృషి చేయాలి. జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సమీక ృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని సమావేశం మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ వినియోగదారుల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు విచ్చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల చట్టం 1986 లో ఏర్పడినదని ఈ చట్టం ద్వారా వినియోగదారుడు ఏదైనా వస్తువు కొని మోసపోయినట్లయితే దానికి పరిహారం కోసం వినియోగదారుల ఫోరం ను ఆశ్రయించవచ్చు అని, వినియోగదారుడు మార్కెట్లో కొనుగోలు చేయునప్పుడు కనీస అవగాహన కలిగి ఉండాలని, ఏది మంచో ఏది చెడో గ్రహించాలని, వ్యాపారులు తమ లాభార్జన కోసం తప్పుడు ప్రకటనలు, ఆఫర్లు ప్రకటిస్తారని వాటిని చూసి అత్యాశకు పోయి వినియోగదారులు మోసపోవద్దని, ప్రస్తుతం డిజిటల్, ఆన్లైన్ నేరాలు పెరిగిపోయాయని వాటి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని వినియోగదారుడు మోసపోయినట్లయితే వినియోగదారుల ఫోరమును ఆశ్రయించి సత్వర న్యాయం పొందవలసిందిగా అదనపు కలెక్టర్ అన్నారు. డి సి ఐ సి కమిషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వినియోగదారులు నేరుగా కేసును ధఖలు చేయవచ్చును. వినియోగదారులు నష్టపోయినపుడు వినియోగదారుల రక్షణ చట్టం – 2019 ప్రకారం వినియోగదారులు నేరుగా ఫోరం లో కేసు ఫైల్ చేసినట్లైతే తప్పకుండ వినియోగదారునికి న్యాయము కల్పించి నష్ట పరిహారము ఇప్పించగలనని కావున పరిమిత సమయములోపు కేసు ఫైల్ చేయవలసిందిగా తెల్పినారు. సివిల్ సప్లయ్ జిల్లా అధికారి మోహన్ బాబు మాట్లాడుతూ ఈ చట్టము గురించి వినియోగదారుల సంఘాల వారు విరివిగా అవగాహన కల్పించవలసినదిగా వినియోగదారునికి హక్కులతో పాటు ప్రశ్నిచే తత్వం ఎక్కువగా ఉండాలి. డిజిటల్ లావాదేవీలలో జాగ్రత్త వహించి మోసపోకుండా డిజిటల్ సేవలను ఉపయోగించుకొనవలసినదిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, సివిల్ సప్లై మేనేజర్ రాము, డ్రగ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, కమిషన్ సభ్యులు ప్రేమ్ సాగర్, జిల్లాలోని గ్యాస్ డీలర్లు, రేషన్ షాప్ డీలర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్టమస్ సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేసిన

– సియోన్ ప్రార్థన మందిరం పాస్టర్ కిరణ్

**చర్ల, డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రములో అన్ని గ్రామాల్లో క్రిస్టమస్ పండుగ వాతావరణం నెలకొన్నది.ఈ క్రిస్టమస్ సందర్భంగా ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే పండుగ క్రిస్టమస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోని తేగడ గ్రామంలో గల సీయోను ప్రార్థన మందిరం పాస్టర్ కిరణ్ కుమార్ క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సత్యనారాయణపురం,చర్ల, కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని చికిత్స పొందుతున్న రోగులకు,గర్భిణీ స్త్రీలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి వర్ధన్, హెూమియోపతి వైద్యురాలు పూజ, వైద్య సిబ్బంది,ఉప సర్పంచ్ కాపుల క ృషా?ర్జున రావు,కట్టం కన్నారావు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి.. సామరస్యాలకు ప్రతీక క్రిస్మస్..

ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి ఆచరనీయం..

క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు..

మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి..



**సూర్యాపేట, డిసెంబర్ 24,(అఖండ భూమి న్యూస్):** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీమంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి క్రైస్తవ సోదరీ, సోదరమనులందరీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, సామరస్యాలకు ప్రతీకగా జరుపుకునే ఏసుక్రీస్తు పుట్టినరోజు పండుగ క్రిస్మస్ అన్నారు. సమాజంలో క్రీస్తు బోధనలు మానవాళికి ఆచరనీయమని.. ఏసుప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. అయన బోధనల ద్వారా మానవాళి సన్మార్గం వైపు నడవాలన్నారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమా, సహనం, దాత ృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహెూన్నత సందేశాలన్నారు. ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ప్రజలకు ఉండాలని కోరారు. ప్రశాంతవతావరణంలో ఐక్యతతో క్రిస్మస్ పండుగ వేడుకలు జరుపుకోవాలన్నారు.

# భవిష్యత్తులో ప్రియాంక గాంధీ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపడుతుంది



వాద్రా జోష్యం...

**హైదరాబాదు డిసెంబర్ 24. (అఖండభూమి న్యూస్):** భవిష్యత్తులో దేశ ప్రధానిగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ప్రియాంక గాంధీ బాధితులు చేపడతారని ఆమె భర్త రాబర్ట్ వాద్రా జోష్యం చెప్పారు. ఇటీవల కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ మాట్లాడుతూ ప్రియాంక గాంధీ తన నాయనమ్మ తరహాలోనే బలమైన ప్రధానమంత్రిగా నిరూపించుకుంటారని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై రాబట్టు వాగ్దానం మీడియా ప్రశ్నించగా తన భార్యకు మద్దతుగా మాట్లాడుతూ ఇది నిజమేనని, ఏదో ఒక రోజు ప్రియాంక గాంధీని దేశ ప్రధానిగా ప్రజలు కోరుకుంటున్నా విషయాన్ని ప్రస్తావించారు....

# సర్పంచ్ కళావతి లింగయ్యను సన్మానించిన బిక్షమయ్య



**ఆలేరు డిసెంబర్ 24. (అఖండభూమి న్యూస్):** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని రహీంఖాన్పేట సర్పంచ్ గా టిఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన సుదగాని కళావతి లింగయ్యను బుధవారం నాడు హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడంతో ఆయన వారిని శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా గ్రామ అభివ ృద్ధి కోసం క ృషి చేయాలని సూచించారు....

# పుప్పాల గిరిధర్ కు ఎమ్మెల్యే పైడి నివాళులు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, బిజెపి సీనియర్ నాయకుడు పుప్పాల శివరాజ్ సోదరుడు పుప్పాల గిరిరాజ్ బిజెపి నాయకుడు, మున్నూరు కాపు సంఘం భాజన్నగైని అధ్యక్షుడు పుప్పాల గిరిధర్ సోమవారం గుండె నొప్పితో మరణించారు. బుధవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి గిరిధర్ నివాసంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి, పుప్పాల శివరాజును ఓదార్చారు. ఎమ్మెల్యే వెంటా మందుల బాలు, కలిగోట గంగాధర్, పోల్కం వేణు, ఆకుల శ్రీనివాస్, ఆకుల రాజు, జాగీర్దార్ శ్రీనివాస్, కుకునూర్ లింగన్న తదితరులు ఉన్నారు.

# మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఉపేందర్ రెడ్డి



**ఆత్మకూర్ యం డిసెంబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా మండలంలోని సర్వేపల్లి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం నాడు మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశమై ఉపేందర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఉపేందర్రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అడుగుజాడల్లో పనిచేస్తూ రాబోయే కాలంలో సర్పంచ్ల సమస్యల సమస్యల పరిష్కారం కోసం క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, కార్యనిర్వహక అధ్యక్షులు సిద్ధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....


# గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా...



సర్పంచ్ రాములు....

**తుర్కపల్లి డిసెంబర్ 24. (అఖండభూమి న్యూస్):** గ్రామ అభివ ృద్ధి ధ్యేయంగా పనిచేసి, గ్రామ ప్రజలు తనపై పెట్టిన బాధ్యతలను నెరవేరుస్తానని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బొత్త రాములు అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని గంధమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగో వార్డులో ఆయన పాలకవర్గ సభ్యులతో పర్యటించారు. వాటిలో ఉన్న సమస్యలు, నేటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజు, నాలుగో వార్డు సభ్యురాలు జింకల అలివేలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లేష్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి నవీన్, వార్డు సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# ధనుర్మాస పూజలను కొనసాగిస్తున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయ పూజారులు



**యాదగిరిగుట్ట డిసెంబర్ 24. (అఖండభూమి న్యూస్):** ధనుర్మాస పూజలలో భాగంగా బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాత గుట్టలో ప్రత్యేక పూజలను ఆలయ ఈవో వెంకట్రావు ఆధ్వర్యంలో ఉప ప్రధాన అర్చకులు చేశారు. ఈ సందర్భంగా ఆయన ధనుర్మాస వేడుక విశిష్టతలను వివరించారు. ధనుర్మాసంలో చేయాల్సిన పూజలను, పూజల వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు మంగళ హారతులతో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు....


# పల్లె దవఖానాను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్, ఇద్దరికీ షోకాజ్ నోటీసులు జారీ



**ఆలేరు డిసెంబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని రాఘవపురం గ్రామంలోని పల్లె దవాఖానాను బుధవారం నాడు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో పల్లె దవఖాన సిబ్బంది ఎవరు అందుబాటులో లేకపోవడంతో ఎం ఎల్ హెచ్ పి సరిత, ఆశా కార్యకర్తలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పల్లెదవక్కన నిర్వహణ పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేసేందుకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు....

## జీపీలకు రాష్ట్రం పైసా కూడా మంజూరు చేయలేదు.. కేంద్ర ప్రభుత్వమే నిధులు మంజూరు చేస్తుంది

కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా స్థానిక సంస్థల ఎన్నికల జరపకుండా అభివ ృద్ధి కుంటుపడిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల అభివ ృద్ధికి ఒక పైసా కూడా విడుదల చేయలేదని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ దుయ్యబట్టారు. గ్రామ పంచాయతీల అభివ ృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వమే విధులు విడుదల చేస్తుందని ఆయన గుర్తు చేశారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన సర్పంచులకు సన్మానం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు. నూతన సర్పంచులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా టిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కొనసాగాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గ్రామాల అభివ ృద్ధి పేరుతో నూతనంగా గెలిచిన ప్రతిపక్ష పార్టీల సర్పంచులను వార్డు సభ్యులను కాంగ్రెస్ లో చేరాలని కోరుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటలకు కరిగిపోయి పార్టీని వెళ్ళొద్దని బి ఆర్ ఎస్ పార్టీ పంచాయతీ సర్పంచులను కోరారు. కష్టపడే వారికి టిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వమేనని, కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని గ్రామాల అభివ ృద్ధి కోసం క ృషి చేస్తారని పిలుపునిచ్చారు. మాటల మాంత్రికుల మాటలు విని పార్టీలు వీడవద్దని ఆయన కోరారు. గ్రామాలలో వచ్చే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్, మేయర్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందని అన్నారు. నూతనంగా గెలిచిన సర్పంచులకు, ఉప సర్పంచ్లకు, వార్డు సభ్యులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణంలో నాకాబంది ని నిర్వహించిన ఎస్హెచ్ఓ కే.శ్రీనివాసరావు



**బెల్లంపల్లి డిసెంబర్ 24(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో నిన్న మంగళవారం ఏడు వాహనాలను(టూ వీలర్స్)బుధవారం సరైన పత్రాలు అలాగే నెంబరు ప్లేట్లు లేని తొమ్మిది టూ వీలర్స్ ను,ఒక ఆటోను పోలీస్ వారు తనిఖీలో భాగంగా స్వాధీనపరచుకోవడం జరిగింది. అధికారుల సూచనల మేరకు ఇదే విధంగా ఈనెల 31 వరకు రోజు పోలీసు వారి వీధిలో భాగంగా నాకాబందిని నిర్వహించడం జరుగుతుందని,ప్రజలందరు వాహనానికి సంబంధించిన పత్రాలతో ప్రయాణిస్తూ పోలీస్ వారికి సహకరించగలరని సరైన నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలతో తిరగకూడదు.తాగి వాహనం నడిపితే పదివేల వరకు జరిమానా %ు% జైలు శిక్ష విధించే అవకాశం కూడా ఉందని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ కే.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అందువల్ల ప్రజలందరూ కూడా ఇట్టి విషయాలను ద ృష్టిలో ఉంచుకొని ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసు వారికి సహకరించగలరని వారు కోరారు...

## డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కిషన్ పై అక్రమ ఆస్తుల కేసు నమోదు



**మహబూబ్నగర్ డిసెంబర్ 24. (అఖండభూమి న్యూస్):** మహబూబ్నగర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న మూడు కిషన్ పై అక్రమ ఆస్తులు కలిగి ఉన్నారని ఆరోపణలతో తెలంగాణ ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) అధికారులు కేసు నమోదు చేశారు. కేస్ నేపథ్యంలో ఆయన నివాసంతో పాటు ఆయన బంధువులు, సహచర్లకు సంబంధించిన మొత్తం 11 ప్రదేశాలలో ఏసీబీ అధికారులు బుధవారం సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అధికారులు గుర్తించిన ఆస్తులు నిజామాబాదులోని లహరి ఇంటర్నేషనల్ హోటల్లో 50% వాటా, 3 గజాల స్థలం (రాయల్ ఓపెర్నిచర్) అశోక టౌన్షిప్ లో రెండు ఇంటి స్థలాలు. పది ఎకరాల వాణిజ్య భూమి, నాలుగువేల చదరపు అడుగుల విస్తీర?ంలో ఫాలీ హౌస్ (షెడ్), రెండు వాహనాలు (ఇన్నోవా క్రీస్టా, హోండా సిటీ), 10, 004 గ్రాముల బంగారు ఆభరణాలు. 1,37 కోట్ల బ్యాంకు నిల్వలు. ఈ మొత్తం ఆస్తుల విలువ సుమారు 12.7.2 కోట్ల (దస్తావేజుల విలువ ప్రకారం) %స్త్రుఖ్రు% ఏసీబీ అధికారులు అంచనా వేశారు. కేసు దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు....

## ఇందుకే ఈయనను ప్రజల మనిషి అనేది...!

సమస్య తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కు క ృతజ్ఞతలు



**నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** చండూరు మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణలో భాగంగా నిర్మించిన సిసి రోడ్డు పైన పేరుక్కొని పోయిన ఇసుకతో వాహనదారులు.... అందులోనూ ప్రత్యేకంగా ద్విచక్ర వాహదారులు టైర్లు స్లిప్ అవుతూ కింద పడుతున్నారు... ఇప్పటికే పలువురికి గాయాలయ్యాయి.. యువత వాహనాలను స్పీడ్ గా తోలుతున్నారు... ఈ క్రమంలో వ్యక్తులు కింద పడితే పెద్ద ప్రమాదం తప్పదు. కొత్త రోడ్డుకు నర బలి తీసుకోకు ముందుకే దీనిపైన చర్య తీసుకోవాలని సీనియర్ పాత్రికేయుడుగా మున్సిపల్ కమిషనర్ మల్లేశం ని బుధవారం కలిసి లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేయడం జరిగింది..మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విషయాన్ని తెలియజేయడం జరిగింది. ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లేశం ని ఆదేశించడం జరిగింది. ఇందులో భాగంగా మల్లేశం గారు మున్సిపల్ కార్మికులతో రోడ్డు ఊడ్చే కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించారు. త్వరలోనే రోడ్డు ఊడ్చే యంత్రం ద్వారా కూడా సమస్యను పరిష్కరించెందుకు క ృషి చేస్తామని కమిషనర్ మల్లేశం తెలిపారు. సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చండూరు ప్రజల పక్షాన క ృతజ్ఞతలు అలాగే సమస్యపై ద ృష్టి సారించిన కమిషనర్ మల్లేశం కు కూడా ధన్యవాదములు.

## అక్షయ దాబాపై మల్లేష్ బ ృందం దాడి....

మేనేజర్, వంట మనిషి లకు గాయాలు, వస్తువులు ధ్వంసం...

పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ధాబా యజమాని గిరి...

మామూలు ఇవ్వాలని, మద్యం సేవించేందుకు అనుమతి ఇవ్వాలని మల్లేష్ దాదాగిరి...





**రాజపేట డిసెంబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కేంద్రం పరిధిలోని అక్షయ దాబాపై మండలంలోని రేణిగుంట గ్రామానికి చెందిన దయ్యాల మల్లేష్ బ ృందం మంగళవారం రాత్రి దాడి చేసి, వీరంగం స ృష్టించారు అని దాబా యజమాని అవిన గిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ మల్లేష్ తో పాటు ఆయన అనుచరుల దాడిలో గాయాలపాలైన మేనేజర్, వంట మనుషులపై రెండు పర్యాయాలు అకారణంగా దాడి చేసి గాయపరిచారని చెప్పారు. మల్లేష్ అతని బ ృందం నానా బూతులు తిడుతూ హోటల్ పై వీరంగం స ృష్టించారని వివరించారు. సీసీ కెమెరాలను సైతం ధ్వంసం చేసి, పూలకుండీలను పగులగొట్టి, మారణాయుధాలతో బెదిరించడంతో పాటు వంటల పాత్రలతో గాయపరిచి, 24 గంటల్లోపు కనిపిస్తే చంపేస్తానని బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. గతంలో కూడా మామూలు ఇవ్వాలని, మద్యం సేవించేందుకు అనుమతి ఇవ్వాలని బెదిరించి, హోటల్ ముందే మూత్ర విసర్జన చేశారని ఈ సందర్భంగా హోటల్ యజమాని తెలిపారు. ఈ విషయమై కేసు నమోదు చేయాలని పోలీసులను కోరారు. గాయపడిన ఇద్దరినీ చికిత్స నిమిత్తం హాస్పిటల్ అవుకు తరలించారు....

# నూతన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని (వి.బి.జి.రామ్ జి) ఉపసంహరించుకోవాలి

- మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని( ఎంజి- నరేగా) కొనసాగించాలి

- తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు మోర రవి



**కొత్తగూడెం, డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగాన్ని,పేదల వలసలను మరింతగా పెంచే.. కేంద్ర ప్రభుత్వ నూతన గ్రామీణ ఉపాధి హామీ చట్టం(వి.బి.జి రామ్ జి)ని ఉపసంహరించి, మెరుగైన సవరణలతో 'ఎంజి - నరేగా'ను సక్రమంగా అమలు చేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు మోర రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం(మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్) మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజి- నరేగా)ను,వికసిత్ భారత్ గ్యారంటీ ఆఫ్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్- గ్రామీణ్ '(వి బి- జి రామ్ జి)గా పేరు మార్పు చేయడంతో పాటు,ఈ చట్టాన్ని మరింతగా నీరుగార్చే చర్యలను ఉపసంహరించుకోవాలని కోరుతూ తెలంగాణ రైతుకూలీ సంఘం (ఏఐకేఎంకేఎస్),ప్రగతిశీల మహిళా సంఘం స్త్రీవిముక్తి సంఘటన జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో,జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనంతరామ క ృష?కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మోర రవి మాట్లాడుతూ...కొన్ని సవరణలతో కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 16న పార్లమెంట్ ఉభయ సభలలోను ఉపాధి హామీ సవరణ బిల్లును ప్రవేశపెట్టిందని,తగిన చర్చకు అవకాశ మివ్వకుండానే, విపక్షాల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండానే...(18వ తేదీ నాటికే) చట్ట రూపం తీసుకుందని, 'ఎం.జి నరేగా'(గ్రామీణ ఉపాధి హామీ చట్టం)ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రకటిత లక్ష్యపు దరిదాపుల్లోకి కూడా చేరుకోకపోయినప్పటికీ,ఎన్నో అవకతవకలు లోటుపాట్లతో... దేశంలోని గ్రామీణ,ఆదివాసీ ప్రాంతాల ప్రజానీకానికి ఏదో మేరకు ఉపశమనంగా పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ పథకాన్ని కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మరింతగా నీరుగారుస్తోందన్నారు. ఉపాధి హామీ పథకంలో చెల్లించాల్సిన వేతనాలను ఇప్పటివరకు 90 శాతం కేంద్రం, 10% ఆయా రాష్ట్రాలు భరిస్తుండగా,ప్రస్తుత చట్టంలో 60 శాతం ఖర్చులు మాత్రమే కేంద్రం భరిస్తామంటూ...రాష్ట్రాలపై మరింత భారాన్ని ఈ నూతన సవరణ చట్టం మోపుతున్నదని, అంతేగాక,రాష్ట్రాలు తాము నిర?యించుకున్న పనులను 'ఉపాధి హామీ పథకం' ద్వారా చేయటానికి ఉండే అవకాశాన్ని కూడా కేంద్రం ఈ చట్టం ద్వారా గుంజి వేసుకొంటున్నదని,వ్యవసాయ పనులలో యంత్రాల వినియోగం, కాంట్రాక్టు పని పద్ధతులు, భూపరాయికరణ,పెరుగుతున్న కార్పొరేట్ వ్యవసాయ నేపథ్యంలో వ్యవసాయ సీజన్ లోనూ కూలీలకు చేతినిండా పనులు లభ్యం కాని పరిస్థితులు ఉన్నాయని,కానీ వ్యవసాయ సీజన్లో రెండు నెలల పాటు ఉపాధి హామీ పనులను నిలిపివేయాలని నూతన ఉపాధి హామీ చట్టంలో కేంద్రం పేర్కొంటూనే... మరో వైపున సంవత్సరంలో పని దినాలను 125 రోజులకు పెంచుతున్నామని ప్రకటిస్తున్నదని,వాస్తవంగా చేసిన పనులకుగాను ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన వేతనాలు, దేశవ్యాప్తంగా వేల కోట్ల రూపాయల బకాయిలున్నాయని,వేతన బకాయిలు రాబట్టుకునేందుకు వ్యయ ప్రయాసలు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో కోత విధిస్తూ వస్తోంది.వెనుకబడిన నిర్దిష్ట గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే ఈ పథకం వర్తింపజేయాలని ప్రకటిస్తూ వస్తోందని,ఉపాధి పనుల్లో మానవ శ్రమ శక్తిని అధికంగా వినియోగించవలసి ఉండగా అనధికారికంగానే యంత్రాల వాడకం అధికంగా ఉందన్నారు. కాగా కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక,కూలీల ఉపాధి అవకాశాలను ఇంకా కుదించివేసేలా యంత్రాల వినియోగాన్ని అధికారికంగానే 49 శాతానికి పెంచివేసిందని,ఈ చర్యలన్నింటి వెనకాల ప్రభుత్వానికి ఉన్న ఉద్దేశ్యం దోపిడీకి వీలుగా కోట్లాది శ్రమజీవులను చౌక కూలీలుగా మార్చి,దేశవ్యాప్త లేబర్ మార్కెట్లను నింపడమే అవుతుందన్నారు.గ్రామీణ పేదలందరకు భూమిపై హక్కు కల్పించి,రైతాంగం పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి, గ్రామీణ ఉత్పత్తులపై ఆధారపడిన వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను పెంపొందిస్తే...భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు పెరిగి,గ్రామీణ పేదల వలసలు ఆగుతాయని పేర్కొన్నారు.వాస్తవిక అర్థంలో గ్రామీణ పేదలకు ఉపాధి గ్యారెంటీచేయబడుతుంది గనుక గ్రామాల్లో పేదలకు తక్షణ ఉపాధి అవకాశాలను హక్కుగా కల్పించాలని,ప్రజలకు శాశ్వత ఉపాధి కల్పించే చర్యలు చేపట్టాలని,గత ఉపాధి హామీ చట్టంలోని సానుకూల అంశాలను రద్దు చేస్తూ రాష్ట్రాల హక్కులను హరించి వేస్తూ,రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారాలను మోపుతూ... కేంద్రం ముందుకు తెచ్చిన 'విబి జిరామ్'ని రద్దు చేయాలని,ఉపాధి పొందటాన్ని హక్కుగా గుర్తించాలని,గత ఉపాధి హామీ పథకాన్ని మెరుగుపరిచి అమలు చేయాలని,ఉపాధి హామీ కూలీల పాత బకాయిలన్నింటినీ తక్షణం చెల్లించాలని,గ్రామీణ,ఏజెన్సీ ప్రాంతాలలో భూమిపై హక్కు కోసం,భూ సమస్య పరిష్కారం కోసం,సమగ్ర భూ సంస్కరణలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం (ఏఐకేఎంకేఎస్) జిల్లా నాయకులు వీరనారాయణ చారి,కుంజ వెంకటేశ్వర్లు,ప్రగతిశీల మహిళా సంఘం స్త్రీవిముక్తి సంఘటన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోలెం మమత,కుంజ సోమక్క,గొంది లక్ష్మి, బట్ట సూరమ్మ,గౌతమి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే వైఫల్యం







పర్యటనలు తప్ప సమస్యలపై అవగాహన ఎమ్మెల్యేకు లేదు...


పాలకులు మారుతున్న మారని జిల్లా కేంద్ర హాస్పిటల్ పరిస్థితి....


డివైఎఫ్ఐ ఆరోపణ...

**భువనగిరి డిసెంబర్ 24.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. బుధవారం నాడు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్పిటల్ ను సందర్శించి, రోగులను, ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వైఫల్యం చెందారని ఆరోపించారు. జిల్లాలో పాలకులు, పాలక ప్రభుత్వాలు మారుతున్న ప్రజల ఆరోగ్యాలను సరి చేసే ఆసుపత్రులు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్పటల్లో సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. హాస్పిటల్ సమస్యలకు పరిష్కారం దొరకడం లేదని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే అనేకసార్లు హాస్పిటల్లో సందర్శించిన పర్యటనకు మాత్రమే పరిమితం అవుతుందని ఆరోపించారు. హాస్పిటల్ దీరెకాలిక పనులపై ద ృష్టి సాధించడం లేదని ఆరోపించారు. రాత్రి సమయాలలో ప్రమాదం జరిగిన వైద్యం అందించేందుకు వైద్యులు అందుబాటులో లేక హైదరాబాదు లాంటి మహానగరాలకు వైద్యం కోసం వెళ్లాల్సిన దుస్థితి నెలకొన్నదని వివరించారు. హాస్పటల్లో ఎమర్జెన్సీ వార్డులలో మరుగుదొడ్లు సరిగా లేకపోవడంతో వైద్యం కోసం వచ్చిన రోగులకు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. హాస్పిటల్ ఆవరణ మురికి కుంపగా మారిందని తెలిపారు. శుభ్రతపై కనీసం ద ృష్టి పెట్టే పరిస్థితి లేదని ఆరోపించారు. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా ధ్వంసం ఐ హాస్పిటల్ ముందే కాలువల మారి, దుర్వాసన వస్తున్న, అధికారులు పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని హాస్పిటల్ కి వెళ్తే కొత్త రోగాలు వస్తున్నాయి తప్ప వచ్చిన రోగాలు నయం అయ్యే పరిస్థితి లేదని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలు స్పందించి జిల్లా కేంద్ర హాస్పిటల్ లో మరింత అభివ ృద్ధి పరిచి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేశారు. లేకుంటే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ రియాజ్, ఎండి సాజిద్, ఎండి సోహెల్, తదితరులు పాల్గొన్నారు.

## విప్పల గుంపులో అడ్వాన్స్గా క్రిస్టమస్ వేడుకలు

- సింగరేణి కార్మికుడి సేవాభావం...






**మణుగూరు, డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీ పరిధిలోని విప్పల గుంపు గ్రామంలో బుధవారం సింగరేణి కార్మికుడు ప్రమోద్ అడ్వాన్స్గా క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.సామాజిక కార్యకర్త లాయర్ కర్నే రవి ఆదేశాల మేరకు గ్రామంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రమోద్ మాట్లాడుతూ...ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన ఆదివాసీ కుటుంబాలకు,ముఖ్యంగా ఆదివాసబిడ్డలకు సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు."అందరు బాగుండాలి అందరిలో మనం ఉండాలి"అనే భావనతో,తమకు సాధ్యమైనంత వరకు సహాయ సహకారాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం గ్రామస్థుల నుంచి అభినందనలు అందుకున్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో సాధన విద్యార్థికి ప్రథమ స్థానం



**వలిగొండ డిసెంబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 53వ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో (సైన్స్ ఫెయిర్ లో) ఏడు అంశాలలో ఒకటైన గణిత నమూనా అంశానికి సంబంధించి జిల్లా కేంద్రంలోని సాధన పాఠశాలకు చెందిన విద్యార్థి ఏ శశాంక్ రెడ్డికి ప్రథమ బహుమతి లభించింది. రాష్ట్రస్థాయిలో నిర్వహించే సైన్స్ పేరుకు ఎంపికయ్యారు అని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, ఎడి ప్రశాంత్ రెడ్డిలు అన్నారు. ప్రథమ బహుమతి పొందిన విద్యార్థికి వారు బహుమతులను అందజేసిన అనంతరం సైన్స్ పరంగా అభివ ృద్ధి కావలసిన అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జిట్టా దనప రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జిట్ట సంగీత, మాట్లాడుతూ పాఠశాలలోని తొమ్మిదవ తరగతి విద్యార్థి శశాంక్ రెడ్డి ప్రయోగంను యువర్ హైట్ మీ హేతు తెలుసుకో అనే అంశంపై ప్రదర్శించిన అంశంలో ప్రథమ బహుమతి సాధించడం అభినందనీయమని అన్నారు. గణిత ఉపాధ్యాయులు వెంకటరెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు రవి, స్వప్న, భవాని, సల్మా, తదితరులు పాల్గొన్నారు....

## యూరియా కోసం రైతుల కష్టాలు : కొమ్ము గణేష్...!



**చండూరు మండలం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** బీ సీజన్లో వరి సాగు చేసే రైతుల యూరియా కోసం చాలా కష్టాలు పడుతున్నారని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్,వ్యాఖ్యానించారు యూరియా కోసం యాప్ తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కష్టాల్లోకి పడవేసింది యూరియా బస్తా బుక్ చేయాలంటే మూడు సార్లు ఓటిపిలు ఎంటర్ చేయాల్సి వస్తుంది ఆధార్ కు ఫోన్ నెంబర్ లింక్ పట్టా పాస్ బుక్ కు ఆధార్ కార్డు లింక్ ఇలా చాలా పెద్ద తంతంగా ఉన్నది ఫోన్ నెంబర్ లింక్ లెక్కపోతే ఏఈఓల చుట్టూ తిరగాల్సివస్తుంది,ఈ కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాకు యాప్ పెట్టి రైతులను చాలా ఇబ్బంది పెడుతుంది, యూరియాకి యాప్ పెట్టడం కాంగ్రెస్ అసమర్థత పాలనకు నిదర్శనం అని,రైతుకు అవసరమయ్యే ఎరువులకు యాప్ పెట్టడం అనేది దుర్మార్గమైన చర్య అని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ అన్నారు ఈ యాప్ లో బుక్ చేసుకోవడం తెలియక రైతులు అవస్తలు పడుతున్నారు కావున రైతులకు అవసరమయ్యే ఎరువులను యాప్ తో సంబంధం లేకుండా అందుబాటులో ఉంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...

## సంక్రాంతి పండుగ అనంతరం సర్పంచులకు ప్రత్యేక శిక్షణ



**హైదరాబాద్ డిసెంబర్ 24. (అఖండభూమి న్యూస్):** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన నూతన సర్పంచులకు సంక్రాంతి పర్వదినం అనంతరం పల్లెల్లో పాలన, నిధుల వినియోగం, అభివ ృద్ధి, గ్రామసభల నిర్వహణ తదితర అంశాలపై పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. జిల్లాల వారీగా ఒక్కొక్క బ ృందంగా 50 మంది నుండి 100 మంది ఉండేలా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సర్పంచులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం జరిగిన అనంతరం ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభం కానుంది....

అఖండ భూమి

గురువారం 25-12-2025

# సీపీఐ శతవసంతాల వేడుకలను జయప్రదం చేయండి

**యర్రగొండపాలెం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** భారతదేశ శ్రమజీవుల సమరశంఖం సీపీఐ వందేళ్ళ ప్రస్థానం 2026 జనవరి 18న ఖమ్మంలో జరుగుతున్న శతవసంతాల వేడుకలను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య పిలుపునిచ్చారు. బుధవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు 1925, డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో ఆవిర్భవించినట్లుగా ప్రకటించిన భారత కమ్యూనిస్టు పార్టీకి 2025, డిసెంబర్ 26కు వందేళ్ళు నిండిన సందర్భంగా అన్ని మండల కేంద్రాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. రష్యాలో లెనిన్ నాయకత్వంలో 1917లో జరిగిన అక్టోబర్ మహావిప్లవ ప్రభావంతో ప్రపంచవ్యాపితంగా కమ్యూనిస్టు సిద్ధాంతంపై చర్చలు ప్రారంభమయ్యాయి. వివిధ దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు రూపుదిద్దుకున్నాయి. విద్యా, ఉపాధుల కోసం భారత్ నుండి వివిధ దేశాలకు వెళ్ళిన అనేకమంది యువకులు నాడు కమ్యూనిస్టు ఉద్యమంపట్ల ఆకర్షితులై కమ్యూనిస్టు గ్రూపులను ఏర్పాటు చేశారు. మన దేశంలోనూ బ్రిటీష్ వలస పాలకుల నిర్బంధాల నడుమ అప్పటికే ఉన్న వివిధ విప్లకారుల గ్రూపులు స్వాతంత్ర్యం కోసం వివిధ రూపాలలో పోరాడుతున్నారు. వారిని సైతం రష్యన్ విప్లవం ఆకర్షించింది. అలానే అప్పుడప్పుడే పురుడు పోసుకుంటున్న కార్మికవర్గం బొంబాయి, కలకత్తా, మద్రాస్, కాన్పూర్ వంటి ప్రాంతాలలో సంఘటితం కావటంతోపాటు కార్మికవర్గ రాజ్యం పట్ల ఆకర్షితులై కమ్యూనిస్టు గ్రూపులను ఏర్పాటుచేశారు. ఆ గ్రూపులన్నీ కలిసి 1925, డిసెంబర్ 25, 26 తేదీలలో కాన్పూర్లో సమావేశమై భారత కమ్యూనిస్టు పార్టీ పేరుతో దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిరాహేన్ని ప్రకటించాయి. ఈ దేశంలో దోపిడీ, పీడనలు లేని సోషలిస్టు సమాజ లక్ష్యంగా పార్టీ కార్యక్రమాన్ని ప్రకటించారు. వందేళ్ళుగా భారత శ్రామిక ప్రజల ఆశాదీపంగా భారత కమ్యూనిస్టు పార్టీ వెలుగొందుతోంది. ఈ దేశ ప్రజలను అణచివేసి, సంపదలను తమ దేశానికి తరలించుకుపోతున్న బ్రిటీష్ పాలకులు కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటును సహించలేకపోయారు. పసిగుడ్డుగా ఉన్న కమ్యూనిస్టు పార్టీని నిర్మూలించాలని కాన్పూర్, మీరట్, పెషావర్ వంటి కుట్రకేసులు బనాయించి రాజద్రోహ నేరం క్రింద ప్రముఖ నేతలందరినీ జైళ్ళలో క్రుక్కారు. సంవత్సరాల తరబడి నిర్బంధించారు. నాయకులు జైళ్ళలో ఉన్నా, కమ్యూనిస్టు భావజాలం దేశమంతటా విస్తరించింది. ఈ సమావేశంలో మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, మొగిలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# ఐటీడీఏ కాంట్రాక్ట్ పనులు ఆదివాసీలకే ఇవ్వాలి

## ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఆదివాసీ జేఏసీ వినతి

**రంపచోడవరం, డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐటీడీఏ పరిధిలో చేపడుతున్న కాంట్రాక్ట్ పనులను ఆదివాసీ నిరుద్యోగ యువతకు కేటాయించి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ నాయకులు ఏపీ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డిని కోరారు. ఈ మేరకు బుధవారం రంపచోడవరం పట్టణంలో ఆయనకు వినతి పత్రం సమర్పించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం, చింతూరు ఐటీడీఏల పరిధిలో వేలాది మంది ఆదివాసీ యువత ఉద్యోగాలు లేక, స్వయం ఉపాధి అవకాశాలు దొరకక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జేఏసీ నాయకులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్డ్ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీ యువత పరిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో ఐటీడీఏల ద్వారా వచ్చే కాంట్రాక్టర్ పనులను స్థానిక ఆదివాసీ నిరుద్యోగులకు కేటాయించి ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణంతో దేవీపట్నం మండలం పరిధిలోని 42 గ్రామాల ప్రజలు తమ భూములు, జీవనాధారాలను పూర్తిగా కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితులకు ఇప్పటికీ సరైన ఉపాధి, పునరావాస చర్యలు అమలుకాలేదని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఆదివాసీ విద్యార్థులకు అనుబంధంగా హాస్టల్ సదుపాయం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. హాస్టల్ ఏర్పాటు చేస్తామని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (రంపచోడవరం) ఉత్తర్వులు జారీ చేసి, వార్డెన్‌ను కూడా నియమించినప్పటికీ ఇప్పటి వరకు హాస్టల్ ప్రారంభం కాలేదని చైర్మన్ ద ృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించి కళాశాలకు అనుబంధంగా హాస్టల్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు, వంతు బాలక ృష?, గంపా నాగరాజు, గుమ్మడి లోవప్రసాద్, ముర్ల సూర్యరెడ్డి, ముర్ల రాధాక ృష? తదితరులు పాల్గొన్నారు.



# జీ'రామ్'జీ స్కీమ్ ను అమలకు నిర్వహించే గ్రామసభలను వ్యతిరేకించండి!

## తోట జీవన్న నవ్యంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం,రాష్ట్ర నాయుకులు

**డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ ఆర్ జి ఏ) స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ జాతీయ గ్రామీణ ఉపాధి, జీవనోపాదుల పథకం (విబిజి ఆర్ఏఎం జి) పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ప్రజలను బలవంతం ఒప్పించేందుకు గ్రామ సభలు నిర్వహించాలని తలపెట్టిన కేంద్ర ప్రభుత్వా చర్యను దేశ ప్రజలు గ్రామ సభలలో వ్యతిరేకించాలని నవ్యాంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు పిలుపునిచ్చారు,ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర గ్రామీణ అభివ ృద్ధి శాఖ కార్యదర్శి శైలేష్ కుమార్ సింగ్, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్ రాసిన సంయుక్తలేఖలో ఉన్నాయని అన్నారు, ఈ నెల 26న ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి విబిజి ఆర్ ఏఎంజి కి మద్దతు కూడగట్టాలని రెండు కేంద్ర ప్రభుత్వ శాఖలు విడుదల చేసిన సర్కులర్ లో ఉందని పేర్కొన్నారు, బిజెపి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల మద్దతుదారులను పెద్ద ఎత్తున గ్రామ సభలకు తరలించి విబిజి పథకానికి ప్రజా మద్దతు ఉందని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుని దుష్టపన్నాగంలో కేంద్ర ప్రభుత్వం ఈ ఎత్తుగడ వేసినట్లు స్పష్టంగా కనిపిస్తుందని నవ్యాంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ విమర్శించింది, ఈ మేరకు నవ్యాంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఒక ప్రకటన విడుదల చేశారు, చట్టబద్ధంగా లభిస్తున్న ఉపాధి ఉసురు తీసి దానిని ఒక పథకం కింద మార్చేసిన చట్టాన్ని ఇదే గ్రామ సభల్లో ప్రజలందరూ తీవ్రంగా వ్యతిరేకించి,ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ప్రజలందరూ గ్రామసభల్లో కోరాలని పిలుపునిచ్చారు,




### చట్టబద్ద హక్కు పై దాడి!

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎం జీ ఎన్ ఆర్ జీ ఏ ) కి%శీ%ద గ్రామీణ పేదలకు చట్టబద్ధమైన హక్కుగా లభించిందని వారు పేర్కొన్నారు, పని అడిగిన వారికి ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి చట్టబద్ధమైన ఉపాధి హక్కును కాలరాసేందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎంజీఎన్ ఆర్ జీ ఏ ను రద్దుచేసి రద్దు చేసి దాని స్థానంలో వి బీ జీ ఆర్ ఏ ఎం జీ కీమును తీసుకొచ్చిందని అన్నారు,ఇది కేవలం పేరు మార్పు కాదని పని తప్పనిసరిగా కల్పించాల్సిన డిమాండ్ ఆధారిత సూత్రాన్ని తుడిచివేయబడుతుందని అన్నారు, ఉపాధి అనేది ఇప్పుడు ప్రభుత్వ దయాదక్షిణ్యాలపై ఆధారపడేలా మర్చివేశారని అన్నారు, కొత్త చట్టముతో ఉపాధి కల్పన బాధ్యతను ఆర్థిక బేరాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపై నెట్టువేస్తుందని పేర్కొన్నారు, కొన్నేళ్ళుగా బయోమెట్రిక్ హాజరు, ఆధార్ ఆధారిత చెల్లింపులు (ఏబీపీఎస్)పేరుతో లక్షలాది మంది పేద కార్మికుల జాబ్ కార్డులను అన్యాయంగా రద్దు చేశారని ఇప్పుడు ఏకంగా చట్టాన్ని రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు, అందువల్ల కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారము ఈనెల 26న నిర్వహించే ప్రత్యేక గ్రామ సభల్లో వ్యవసాయ కార్మికులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విబిజి ఆర్ఏఎంజిని తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు, గ్రామ సర్పంచులు, పంచాయతీ అధ్యక్షులను కలిసి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కొత్త స్కీమును వ్యతిరేకించాలని అన్నారు, పాత మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని (ఎం జీ ఎన్ ఆర్ ఇ జీ సి ) యధాతథంగా కొనసాగించాలని వినతి పత్రాలు గ్రామాల వారీగా, వార్డుల వారీగా మూకుమ్ముడిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు, అంతే కాకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని గ్రామాల వారీగా తీర్మానాలు చేయాలని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు, గ్రామీణ భారత ప్రజల జీవన జీవనాధారమైన రాజ్యాంగబద్ధమైన ఉపాధి చట్టాన్ని రక్షించుకునేందుకు రైతులు, యువజనులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు,

# స్కూలు పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేసిన నర్సీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్

రాజాన వీర సూర్యచంద్ర





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల లింగంపేట గ్రామపంచాయతీ శివారు బుచ్చంపేట గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో బుధవారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ మరియు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్య చంద్ర ఆధ్వర్యంలో పిల్లలకు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు స్కేళ్ళు ఫ్రాంకులు తదితర వస్తువులు తన సొంత నిధులతో విద్యార్థినీ విద్యార్థులకు సమకూర్చారు వీటిని గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం అన్ని విధాల అభివ ృద్ధి చెందాలంటే విద్యుత్ తోనే సాధ్యమవుతుందని దానిలో భాగంగా విద్యార్థులకు అవసరమైన పుస్తకాలూ సామాగ్రి పంపిణీ చేయడం ముఖ్య ఉద్దేశమని మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్య రంగాన్ని మరింత అభివ ృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని అన్నారు ఇప్పటికే రాష్ట్ర విద్యా శాఖ మాత్యులు నారా లోకేష్ పాఠశాలలను విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు క ృషి చేస్తున్నారని నర్సీపట్నం నియోజకవర్గంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు విద్యతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రత్యేక ద ృష్టి పెట్టారని ఇప్పటికే ప్రతి పాఠశాలకి ఐదు లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి జిల్లా సెక్రెటరీ పంచాద హరినాథ్ అల్లాడ సురేష్ నాతవరం మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ నాతవరం మండలం జనసేన పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు శేఖర్ సీనియర్ నాయకులు వర్రే నరసింహ మాకిరెడ్డి వెంకటరమణ జనసేన నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గొల్లపల్లి బీదూపాడు.2 కేశినేనిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది

**త్రిపురాంతకం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని గొల్లపల్లి మరియు దుపా డు-2( కేశినేనిపల్లి ) గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి బడే. సంగమేశ్వర రెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల రెవెన్యూ అధికారి చీరాల క ృష?మోహన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల రెవెన్యూ అధికారి చీరాల.క ృష?మోహన్ మాట్లాడుతూ ఈ పంట అయిన ప్రతి రైతు తమ ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం వారు నిర?యించిన ధరకు అమ్ముకోవాలని తెలియజేశారు. అలాగే ఏ రైతు కూడా తమ ధాన్యాన్ని బయట దళాలకు నమ్మి మోసపోవద్దని తెలియజేశారు. అలాగే గ్రేడ్ ఏ రకం 2389 సాధారణ రకం 2369 గా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి బడే. సంఘమేశ్వర రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ ప్రారంభమైన సందర్భంగా రబీ కాలంలో పంట వేసిన ప్రతి రైతు తమ పంటను గ్రామ వ్యవసాయ సహాయకుడు చేత నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. అలాగే మొక్కజొన్న పంట వేసే రైతులు పురుగులు మరియు తెగుళ్ల భారీ నుండి తమ పంటను కాపాడుకోవాలని తెలియజేశారు. రబీ కాలంలో ఎక్కువగా మొక్కజొన్నలో గులాబీ రంగు పురుగు ఆశిస్తుందని ఈ పురుగు గుడ్ల సముదాయాన్ని రెండు నుండి మూడు వరసలలో ఆకు మొదలు మరియు కాండమ్ మధ్య భాగాలలో ముత్యం వంటి గుడ్ల సముదాయాన్ని పెడుతుందని తెలియజేశారు. అలాగే గులాబీ రంగు పురుగు ఉధ ృతి ఎక్కువైనప్పుడు కార్బఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరానికి మూడు కిలోల చొప్పున పైరు మొలకెత్తిన 25 - 30 రోజులకు ఆకుసుడులలో వేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్,ఓబులరెడ్డి తిరుమలయ్య మరియు వి ఏ ఏ లు సొరకాయల జాషువా మరియు ఆర్. మంత్రు నాయక్ మరియు రైతులు పాల్గొన్నారు.




# టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు మరియు పాణ్యం ఎమ్మెల్యే గౌరు. చరిత వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన... నందికొట్కూరు టిడిపి నాయకులు



**నందికొట్కూరు డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ నంద్యాల 'జిల్లా అధ్యక్షురాలుగా" ఎంపికైన పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి గౌరు చరిత వెంకటరెడ్డి గారిని కర్నూలు మాధవ్ నగర్ గౌరు గ ృహం నందుమర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ ఏపీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబునాయుడు ద్వారా సాధ్యము అవుతుంది. అని ముఖ్యమంత్రికి క ృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే పాణ్యం ఎమ్మెల్యే కూడా భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు అలంకరించి ప్రజలకు సేవ చేయాలి అని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ మొల్ల. జాకీర్ హుస్సేన్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, జమిల్, లాయర్ జాకీర్ హుస్సేన్,తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి ఆధ్వర్యంలో..



**నందికొట్కూరు డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోవాణిజ్య విభాగం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. చిట్టెమ్మ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ రవి మరియు వాణిజ్య విభాగం అధ్యాపకులు డాక్టర్ పరిమళ దేవి, శ్రీ కమలాకర్ మరియు కొంతమంది విద్యార్థులు వినియోగదారుల హక్కులు మరియు రక్షణపై ప్రసంగించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాస రచన, వక్త ృత్వం మరియు పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులువిద్యార్థులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొనడం జరిగింది

# ద్రవిడ ఉద్యమ పితామహుడు పెరియార్ రామస్వామి 52వ వర్ధంతి..



**యానాం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** తమిళనాడుకు చెందిన ప్రముఖ సామాజిక సంస్కర్త-రాజకీయ నాయకుడు-ద్రవిడ ఉద్యమ పితామహుడు పెరియార్ రామస్వామి 52 వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్యవిగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించిన ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఏ.ఎస్, మున్సిపల్ కమిషనర్ ఐ.రాఘవన్,సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముఖ సుందరం,ఎస్సైలు- పునీత్ రాజ్,కవల రమణమూర్తి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా కవల రమణమూర్తి మాట్లాడుతూ తమిళనాడుకు చెందిన సామాజిక సంస్కర్త- రాజకీయ నాయకుడు ఆత్మగౌరవ ఉద్యమం ద్రవిడర్ కజగం స్థాపకులు ద్రావిడ ఉద్యమ పితామహుడు స్త్రీల హక్కులు- మూఢనమ్మకాలపై పోరాడిన వ్యక్తి, ఆత్మగౌరవ ఉద్యమం స్థాపించి తమిళ రాజకీయాలపై చెరగని ముద్రవేసిన మహోన్నత వ్యక్తి. పెరియార్ రామస్వామి బ్రాహ్మణ ఆధిపత్యాన్ని వ్యతిరేకించి అంటరానితనం నిర్మూలనకు క ృషి చేశారని, పెరియార్ రామస్వామిని ఈరోడ్ వెంకట రామసామి పెరియార్ మరియు తంగై పెరియార్ ద్రావిడ ఉద్యమ పితామహుడని పిలుస్తారని ఆత్మగౌరవ ఉద్యమం-ద్రావిడ ఉద్యమాన్ని ప్రారంభించారని రామస్వామి తమిళనాడులో బ్రాహ్మణ ఆధిపత్యం లింగ-కుల అసమానతలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారని, దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాలను కలుపుతూ ద్రవిడనాడు అనే స్వతంత్ర రాష్ట్ర ఏర్పాటును ప్రతిపాదించారని, రామస్వామి ద్రావిడర్ కజగం అనే సామాజిక- సాంస్కృతిక సంస్థ స్థాపకుడని,పెరియార్ కాంగ్రెస్ పార్టీకి మహాత్మ గాంధీకి వ్యతిరేకంగా తన అభిప్రాయాలను తెలియజేయడానికి కుడిఅరసు అనే వార పత్రికను ప్రారంభించారని పెరియార్ రామస్వామి 1973 డిసెంబర్ 24న 94 సంవత్సరాల వయసులో మరణించారని ఈ సందర్భంగా రమణమూర్తి తెలిపారు.

# కంది పంట దిగుబడిపై రైతులకు అవగాహన సమావేశం





**త్రిపురాంతకం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని ధూపాడు -2( కేశినేనిపల్లి) రైతు సేవ కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి బడే. సంగమేశ్వర రెడ్డి అధ్యక్షతన జాతీయ ఆహార భద్రత మరియు పోషణ మిషన్( ఎన్ ఎఫ్ ఎస్ యమ్) క్లస్టర్ నందు కంది పంట మీద 25 మంది రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. దీనిలో భాగంగా మండల వ్యవసాయ అధికారి బడే. సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ కంది సాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే సరైన దిగుబడులు వస్తాయని తెలియజేశారు. అలాగే ప్రస్తుతం పూత దశలో ఉన్న కందిచేలకు తెగులు సోకే ప్రమాదం ఉన్నందున రైతులు అప్రమత్తతతో నష్టాన్ని నివారించుకోవచ్చు అని తెలియజేశారు. అలాగే కంది పంటలో అధికంగా పూత దశలో పూత పెంకు పురుగు, ఆకు చుట్టు పురుగు,మరియు మార్గమచ్చల పురుగు వంటి పురుగులు ఆశిస్తాయని వాటి భారీ నుండి పంటను రైతులు కాపాడుకోవాలని తెలియజేశారు. మారూకా మచ్చల పురుగు లార్వాలు ఆకులను, పూతను, కాయలను కలిపి గూడులా చేసి తింటాయని రైతులు వాటి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. మారుక మచ్చల పురుగు నివారణకు ఒక లీటరు నీటికి 2.5 మిల్లీలీటర్ క్లోరిపైరిపాస్ నీ కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 50 శాతం సబ్సిడీపై ఫార్ములా ఫోర్, నానో యూరియా ఇమామేక్టిన్ బెంజోయేట్ క్లోరోపైరీఫాస్ కార్బన్డిజం 12% మాంకజబ్ 63 డబ్ల్యూ పి మరియు మరియు నోవాలురోన్ అనే మందుల్ని రైతులకు అందజేసినారు ఈ కార్యక్రమంలో వీఏఏ ఆర్ మంత్రు నాయక్ మరియు రైతు సోదరులు పాల్గొన్నారు

# పార్టీ కష్ట కాలంలో జిల్లా బాధ్యతలు చేపట్టి పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చిన నాయకుడు జ్యోతుల నవీన్... గోకవరం మండలం తెలుగు యువత అధ్యక్షులు పల్లేల బాబి

గోకవరం నుండి జగ్గంపేట వరకు బైక్ ర్యాలీగా వచ్చి జ్యోతుల నవీన్ ను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన గోకవరం టిడిపి నేతలు





**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** పార్టీ కష్ట కాలం లో ఉన్నప్పుడు జిల్లా బాధ్యతలు చేపట్టి పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చిన నాయకుడు జ్యోతుల నవీన్ అని గోకవరం మండలం తెలుగు యువత అధ్యక్షులు పల్లేల బాబి అన్నారు. బుధవారం గోకవరం మండలం తెలుగు యువత అధ్యక్షులు పల్లెల బాబి ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ నేతలు దాసరి తమన్న దొర, మంగ రౌతు రామక ృష?, బత్తుల సత్తిబాబు, గునిపే భరత్, గోకవరం టౌన్ టిడిపి అధ్యక్షులు పైలా శ్రీను, చింతల రామక ృష?, మోర్తా చిట్టి బాబు తదితరులు సహకారంతో గోకవరం నుండి జగ్గంపేట వరకు బైక్ ర్యాలీగా వచ్చి జిల్లా టిడిపి అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి ఫోటో ఫ్రేమ్ జ్ఞాపికగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ జిల్లా పగ్గాలు చేపట్టి పార్టీని అధికారులకు తీసుకురావడానికి అహర్నిశలు పనిచేశారని ముఖ్యంగా నారా లోకేష్ పాదయాత్ర, చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటించినప్పుడు ఆయన పర్యటన అడ్డుకుంటాకి ప్రయత్నిస్తే ఆయన ముందుండి పోరాడి నడిపించిన తీరు ప్రతి ఒక్కరిలోనూ నాటుకుపోయిందని ఆయన పార్టీ కోసం కూటమి ప్రభుత్వంఅధికారం రావడం కోసం కాకినాడ ఎంపీ సీట్ కూడా వదులుకున్నారని వదులుకున్నారని అటువంటి నాయకుడికి మళ్ళీ జిల్లా పగ్గాల అప్పజెప్పడంతో మా అందరికీ ఎంతో ఆనందంగా ఉందని ఈరోజు ఆయన కలవడానికి ఇచ్చేసామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు, పోసిన ప్రసాద్, రాయవరపు శ్రీనివాస్, ఆచంట రాజు, జి సన్యాసిరావు, పాలాడి శ్రీను, సోడిశెట్టి గోపి, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# సారాయి కాసిన అమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవు

ఎస్ ఐ వై తారకేశ్వరరావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల పెదిమి కొండ రిజర్ ఫారెస్ట్ ఏరియాలో బుధవారం నాతవరం పోలీస్ సిబ్బంది మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా దాడులు నిర్వహించి సారాయికి ఉపయోగించే ఎఫ్ జె వాష్ బెల్లపు పులుపుతో గల 12 డ్రమ్ములు 1200 లీటర్లు సుమారు సారాయి పులుపును గుర్తించి ధ్వంసం చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారాయి కాసిన అమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అఖండ భూమి

గురువారం 25-12-2025

## స్పందన చేయూత ఫౌండేషన్, ఇతర సంస్థల సహకారంతో గిరిజనులకు చేయూత

స్పందన చేయూత ఫౌండేషన్ చైర్మన్ ఈపూరి బుచ్చిరాజు





**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** నాగరికతకు ఆమడ దూరంలో అభివృద్ధికి నోచుకోని ఆదిమవాసులకు చేయూతనివ్వాలని సంకల్పంతో స్పందన చేయూత పౌండేషన్, అభయ ఫౌండేషన్, యూత్ హాస్టల్ నర్సీపట్నం యూనిట్ , రోటరీ, క్లబ్, లైన్స్ క్లబ్, మీనా హరి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో గిరిజనులకు వివిధ వస్తువులను అందివ్వడం జరిగిందని స్పందన చేయూత ఫౌండేషన్ చైర్మన్ ఈ పూరి బుచ్చిరాజు తెలిపారు. బుధవారం కొయ్యూరు మండలం బట్ట పనుకుల పంచాయతీ చిన్న కాట్రగడ్డ గ్రామంలో నివాసముంటున్న 20 కుటుంబాలకు రగ్గులు చీరలు చిన్నపిల్లలకు స్వెటర్లు, వ్యవసాయ పనిముట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఈ పూరి బుచ్చిరాజు మాట్లాడుతూ వివిధ స్వఛ్ఛంద సంస్థల సహకారంతో సమకూర్చిన వివిధ వస్తువులను అందజేయడం సంతృప్తినిచ్చిందని తెలిపారు. ఎక్కడో మారుమూల అటవీ ప్రాంతాల్లో నివాసముంటున్న గిరిజనులకు చేయూతనివ్వాలన్నదే తమ సంస్థల ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు రాబోయే రోజుల్లో మన్యంలో మరింత విస్తృతంగా అందజేసేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే చిన్న కాట్రగడ్డ గ్రామంలో చిన్న పిల్లలు చదువు నేర్పించేందుకు ఉపాధ్యాయుని నియమించాలని గ్రామస్తుల కోరిక మేరకు ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం యూత్ హాస్టల్ యూనిట్ కన్వీనర్ పాలపర్తి సత్యానందం, ఈరోజు త్రిమూర్తులు, పాలపర్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఏసుక్రీస్తు బోధనలు మార్గం ఆచరణీయమని పాస్టర్ వంతల జేమ్స్అన్నారు. బుధవారం మండలంలో అంతడ పంచాయతీ కొత్త పెల్లి గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్ వంతల జేమ్స్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు మార్గము ఆదర్శనీయమని అందరూ యాకస్తులై కుటుంబ సభ్యులుగా కలసి ఉంటూ ఒకరికొకరు సహాయ పడటం పట్ల ఐక్యత ఏర్పడుతుందన్నారు. ప్రేమ సమ భావం దయాగుణం వంటి వాటితో పాటు నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలన్న ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికి ఆచరణీయమని తెలిపారు. ముందుగా వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన దైవజనుల సమక్షంలో ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రామనాపల్లి ఎంపీటీసీ ఇరువాడ సత్యవేణి అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు లోత గంగరాజు, గేమిలి సోమరాజు, మాతే జోసెఫ్ ఆదివాసి సత్య వాక్య మార్గం మినిస్ట్రీస్ ఫౌండేషన్ కె రాంబాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్ ను సందర్శించిన ఏఎంఓ ధర్మకుమార్




**శంఖవరం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం శంఖవరంలో గల ఏపీ మోడల్ స్కూల్ ను మోడల్ స్కూల్స్ అకాడమిక్ మోనిటరింగ్ అధికారి కె ధర్మ కుమార్ బుధవారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఇంటర్మీడియట్ విద్యార్థుల అర్థ సంవత్సరం, ప్రీ ఫైనల్ పరీక్షల మార్కులు, రోజు వారి స్టడీ అవర్స్, పబ్లిక్ పరీక్షల సంసిద్ధతపై విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని, వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించినారు. పదవ తరగతి విద్యార్థులకు వంద రోజుల యాక్షన్ ప్లాన్, రోజు వారి స్లిప్ టెస్టుల గురించి, సి, డి గ్రేడ్ విద్యార్థుల గురించి ఉపాధ్యాయులు అమలు చేస్తున్న కార్యక్రమాలపై ఆరా తీసి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. 6,7,8,9వ తరగతుల విద్యాశక్తి అమలు చేసే విధానాన్ని, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఎంతవరకు మెరుగయ్యారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏఎంఓ ధర్మకుమార్ ఉపాధ్యాయులతో మీటింగ్ ఏర్పాటు చేసి, విద్యార్థులకు అందించాల్సిన విద్యా బోధనపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎ వీరరాజు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బెతెస్ధ యెరూషలేము దైవసన్నిధిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మురళీ కృష?ంరాజు







**ప్రత్తిపాడు, డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** సేవా భావంతో మెలగడం క్రైస్తవమని క్రీస్తుబోధనలు నేటి ప్రపంచానికి అవసరమని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు,ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ క ృష?ంరాజు అన్నారు.బుధవారం ధర్మవరం బెతెస్ధ యెరూషలేము దేవాలయం దైవసన్నిధిలో రెవ.అంబటి ఎలీషా, విశ్వసమ్మ (పాప) ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలో మురళి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, %శ్రీ%కొవ్వొత్తులు వెలిగించి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మురళి రాజు మాట్లాడుతూ మానవాళికి ప్రేమ,దయ,కరుణ పంచిన మహనీయుడని ఏసుక్రీస్తు అన్నారు.కుల,మత,వర? బేధాలు లేకుండా మెలగడమే క్రైస్తవమన్నారు.క్రైస్తవ విశ్వాసులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యెరూషలేము దేవాలయం దైవసన్నిధి స్వస్థతశాల బిషప్. పి. జ్ఞానరాజు,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు, యాళ్ల ఏసుబాబు,జువ్వల ముసలయ్య,అంబటి గణేష్,మడికి నాగు,అంబటి కిషోర్ ,యెరూషలేము దేవాలయం కమిటీ సభ్యులు యూత్, దైవజనులు తదితరులు పాల్గొన్నారు

## వైపాలెం నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

వైసిపి యం యల్ ఏ తాటిపర్తి. చంద్రశేఖర్



**యర్రగొండపాలెం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని యర్రగొండపాలెం నియోజకవర్గ వైస్సార్ సి పి తాటి పర్తి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని క్రైస్తవ సోదర, సోదరీ మణులందరూ ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరారు.

## వైపాలెం నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని క్రైస్తవ సోదర, సోదరీ మణులందరూ ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరారు.

## అందుబాటులో యూరియా వ్యవసాయ అధికారి కె నీరజ



**యర్రగొండపాలెం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** మండల వ్యవసాయ అధికారి కె నీరజ అధ్యక్షతన ఎర్రగొండపాలెం రైతు సేవ కేంద్రం పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతులకు కావలసిన యూరియా రైతుసేవ కేంద్రాల్లో అందుబాటులో ఉందని తెలిపారు కావలసిన రైతులు మీ పరిధిలోని రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. రైతులు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులకు పురుగుమందుల పిచికారి మరియు మోతాదు పై పలు సూచనలు చేశారు. పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు వ్యక్తిగత రక్షణ పరికరాలు అనగా మాస్కులు, గ్లౌసులు, టోపీ మరియు శరీరం మొత్తం కప్పి ఉంచేలా దుస్తులు ధరించాలి. వీటి వలన ముఖాన్ని మరియు శ్వాసను రక్షించుకోవచ్చు. వాతావరణం పొడిగా ఉన్నప్పుడు అంటే ఉదయం లేదా సాయంత్రం పిచికారి చేయాలి. పురుగు మందులను బాగా గాలి వచ్చే ప్రదేశంలో సురక్షితంగా కలపాలి. స్ప్రేయర్ నాజిల్ ను నోటితో ఊదరాదు బ్రష్ తో శుభ్రపరుచుకోవాలి. వాడిన బకెట్ లేదా పాత్రలను శుభ్రంగా సబ్బుతో కడగాలి. పురుగు మందులు పిచికారి చేసే సమయంలో తినడం, త్రాగడం మరియు పొగ పీల్చడం వంటివి చేయరాదు. పిచికారి అనంతరం చేతులను మరియు కాళ్ళను శుభ్రంగా కడుక్కోవాలి. పురుగు మందుల డబ్బాలను చిన్నపిల్లలకు మరియు పశువులకు అందకుండా దూరంగా ఉంచాలి. పురుగుమందు పిచికారీ చేసిన వెంటనే మనుషులు కానీ లేదా పశువులు కానీ పొలంలోకి వెళ్ళనివ్వకుండా చూసుకోవాలి. ఎరుపు మరియు పసుపు రంగు డబ్బాలలో ఉండే పురుగు మందులు అత్యంత విషపూరితమైనవి వీటిని వాడేటప్పుడు మరింత జాగ్రత్త తీసుకోవాలి అని సూచించారు. అనంతరం రైతులకు పురుగుమందుల పిచికారి చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్షేత్రస్థాయిలో డెమో చూపించారు. పురుగు మందులు స్ప్రే చేసే రైతుకు చేతి గ్లవుజులు, యాప్రాన్, మాస్క్ వంటివి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## మిరప పంట లో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం



జిల్లా ఉద్యాన శాఖ అధికారి వై గోపీచంద్

**యర్రగొండపాలెం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం రైతు సేవా కేంద్రం లో ఉద్యాన రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉద్యాన శాఖ అధికారి వై గోపీచంద్ మాట్లాడుతూ ప్రస్తుతం మిరప లో తామర పురుగు ఉధృతి ఎక్కువగా ఉంది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా అంతటా ఇదే విధంగా శిక్షణా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రైతు సోదరులు కేవలం పురుగుమందులు మాత్రమే కాకుండా జీవనియంత్రణ పద్ధతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించడం ద్వారా తామర పురుగును సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. పురుగు మందుల షాపుల యజమానులు చెప్పిన మందులు కాకుండా అధికారులు మరియు శాస్త్రవేత్తలు చెప్పిన సూచనలు పాటించాలని కోరారు. శాస్త్రవేత్త ఆర్.వి.ఎస్.కే. రెడ్డి మాట్లాడుతూ మిరప సాగు చేసే రైతులు రక్షక పంటగా జొన్న లేదా సజ్జ వంటి వాటిని చేను చుట్టూ రెండు లేదా మూడు వరసలు విత్తుకోవాలని తద్వారా రసం పీల్చు పురుగులాల్ ప్ద ఉధ ృతిని అరికట్టవచ్చని తెలిపారు. బులుగు రంగు మరియు పసుపు రంగు జిగురుఅట్టలను ఎకరాకు 40 చొప్పున పంట కంటే ఎత్తులో పెట్టుకోవడం ద్వారా తెల్ల దోమ మరియు తామర పురుగుల ఉధ ృతిని తగ్గించుకోవచ్చని సూధచించారు. కొత్తగా నాటిన మిరపలో ఫిప్రోనిల్ గుళికలను ఎకరాకు 8 కేజీల చొప్పున చల్లుకోవడం ద్వారా తామర పురుగును 45 రోజుల వరకు పంటకు ఆశించకుండా నివారించుకోవచ్చని తెలిపారు. బవేరియా బాసియానా లేదా వర్టిసీలియం లెకాని లీటరు నీటికి 5 గ్రాములు చొప్పున 5 రోజుల వ్యవధిలో నాలుగు సార్లు పిచికారి చేయడం ద్వారా తామర పురుగును నియంత్రించవచ్చని తెలిపారు. 10000 పి.పి.ఎమ్ వేపనూనె 2 మి.లీ లీటరు నీటికి చొప్పున కలిపి పురుగు మందుతో కలుపుకొని పిచికారి చేయడం ద్వారా తామర పురుగును సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. కాంప్లెక్స్ ఎరువుల వాడకం తగ్గించాలి మరియు సూక్ష్మ పోషకాలు ప్రాధాన్యం గుర్తించి ఎక్కువగా వాడాలని తెలియ జేశారు. ఉద్యాన శాఖ అధికారి పి ఆదిరెడ్డి మాట్లాడుతూ రైతులు మిరప కు ప్రత్యామ్నాయంగా కూరగాయల పంటలు, పండ్లతోటలు పెంచాలని, ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వెదురు సాగు కు కూడా రాయితీ ఇస్తున్నామని, అన్ని మండలాల్లో మిరప పండించే గ్రామాల్లో పర్యటించి రైతులకు తామరపురుగు నివారణకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో సంహిత సాయిల్ సొల్యూషన్ కంపెనీ వారు సూడో మోనాస్, ట్రైకోడెర్మా వంటి జీవ శిలీంద్ర నాశనులు, జీవన ఎరువులైన అజటోబాక్టర్ వంటి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు మరియు వారి ఉత్పత్తులు గురించి రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో యర్రగొండపాలెం మండలం గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రక ృతి వ్యవసాయ సహాయకులు అందరూ పాల్గొన్నారు.


## కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా నవీన్‌కు రెండోసారి అవకాశం






**గోకవరం, డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తనయుడు జ్యోతుల నవీన్ తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులుగా రెండోసారి ఎన్నిక కావడంతో గోకవరం మండలంలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తం చేశాయి. ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఉన్న టౌన్ ప్రెసిడెంట్ పైల శ్రీనివాసరావు నేత ృత్వంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి సుమారు వంద మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి ఘనంగా ర్యాలీగా బయలుదేరారు. అనంతరం జ్యోతుల నవీన్‌ను కలిసి, అందమైన రంగులతో ప్రత్యేకంగా రూపొందించిన ఆయన చిత్రపటాన్ని అందజేసి హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి నిరంతరం క ృషి చేస్తున్న నవీన్‌కు మరోసారి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం పట్ల నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో కాకినాడ జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ మరింత బలపడుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ పైల శ్రీనివాసరావు, గోకవరం మండల తెలుగు యువత అధ్యక్షులు పల్లెల బాబి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, మేడిశెట్టి వీరబాబు, దాసరి తమ్మన్నదొర, గుబ్బాలమ్మ ఆలయ చైర్మన్ ఆచంట రాజు, వైస్ చైర్మన్ గంధ్రెడి సన్యాసిరావు, మంగ రౌతు రాము, బత్తుల సత్తిబాబు, గోపాలడి శ్రీను, రాయవరపు శ్రీను, ఎం. చిట్టిబాబు, పోసిన ప్రసాద్, ఎల్ఐసి గోపి, పసుమర్తి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడులో అఖిల్ విద్యాసంస్థల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**ప్రత్తిపాడు, డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో ఉన్న అఖిల్ విద్యాసంస్థల్లో అధినేత ఇనకోటి గంగాధర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాస్టర్లు జ్యోతి అమ్మ,తాకి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ క్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలని,ఏసుక్రీస్తు చూపిన బాటలో నడిచి,సర్వమానవాళి సుఖసంతోషాలతో ఉండాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రత్యేక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా అఖిల్ విద్యాసంస్థల అధినేత ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ,త్యాగం,మానవత్వానికి ప్రతీక అని తెలిపారు.విద్యార్థులు మంచి విలువలు క్రమశిక్షణతో ఉంటూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ప్రతి విద్యార్థి మంచి నడవడిక,నైతిక విలువలు పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇనకోటి సునీత,స్కూల్ ఇంచార్జి నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు- ఏవో సుధా మాధురి





**డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** డీలర్లు ఎరువులు అధిక అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి హెచ్చరించారు.కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో బుధవారం రైతులకు యూరియా కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుధామాధురి మాట్లాడుతూ రబీ సాగుకు,ఇతర పంటలకు యూరియా కార్డుల ద్వారానే రైతులకు యూరియా విక్రయిస్తున్నట్లు తెలిపారు.రైతు పంట విస్తీరా?న్ని బట్టి ఎరువులు సొసైటీ, డీలర్లు, ఆర్ఎస్కేల ద్వారా మూడు విడతలుగా రైతులకు అందజేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని సుధామాధురి తెలిపారు. ప్రైవేటు డీలర్లు ఎవరైనా ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బందారు వి.డి.వరప్రసాద్,సీనియర్ నాయకులు కంచుమర్తి రాఘవ,గ్రామ వ్యవసాయ సహాయకులు,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## గౌరీ శంకరుల 89వ వార్షిక మహోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన వైసీపీ నేత ముదునూరి



**ప్రత్తిపాడు, డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో గడిచిన 89 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న గౌరీ శంకర్ల వార్షిక మహోత్సవాల పోస్టర్ను ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు,ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ క ృష?ంరాజు బుధవారం సాయంత్రం గౌరీ శంకర్ల మహోత్సవాల్లో నిర్వహించే పౌరాణిక,సాంఘిక కార్యక్రమాల పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం మురళి రాజు మాట్లాడుతూ గడిచిన 89 సంవత్సరాలుగా నిర్విరామంగా తమ గ్రామంలో గౌరీశంకర్ల ఉత్సవాలు గ్రామస్తులంతా కలిసి నిర్వహించడం గ్రామస్తులు భక్తికి కొలమానం అన్నారు.నేటి ఆధునిక కాలంలో కళలను ప్రోత్సహించే విధంగా తమ గ్రామస్తులు కార్యక్రమాలను నిర్వహించడం శుభ పరిణామం అన్నారు.సంస్క ృతి,సాంప్రదాయంలో ప్రతిబింబించే విధంగా ఇక్కడ కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత



**చెరుకుపల్లి ,డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** భర్తపుట్టిన చిన్నారుల నుండి ఐదు సంవత్సరముల లోపు వయసు కలిగిన ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తూ పోలియో రహిత నిర్మాణం చేయాలనే ద ృఢ సంకల్పంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ జి శ ృతి అన్నారు. బుధవారం కావూరు పిహెచ్ సి పరిధిలో హైరిస్క్ ఏరియాలో ఆమె పర్యటించి పల్స్ పోలియో నిర్వహణ పట్ల స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఎన్ఎస్ఎల్ ఏరియాలో మరియు గుళపల్లి బూర్లమ్మడొంక ఏరియాలో చిన్నారులను పరిశీలించి పోలియో చుక్కల నిర్వహణ పట్ల సంత ృప్తి వ్యక్తం చేశారు. పోలియో చుక్కలను చిన్నారులకు వేయించడం సిబ్బందితోపాటు తల్లిదండ్రుల యొక్క కనీస బాధ్యతని ఆమె అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి జుబేదా, సిహెచ్ఓ వాణిశ్రీ, హెచ్ ఎస్ శ్రీనివాసరావు, హెచ్ ఈ అరుణ, ఏఎన్ఎం సిహెచ్ పి భవాని, ఆశ వర్కర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఏపీ పురంలో మేలుకొలుపు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల ఏపీ పురం గ్రామంలో గ్రామంలో మేలుకొలుపు కార్యక్రమం చేపట్టడం జరిగింది ప్రతిరోజు వేకు జామనే భక్తులు హరి భజనలతో గ్రామములో పురవీధులలో తిరుగుచూ హరినామ సంకీర్తనలతో మేలుకొలుపు చేయడం జరుగుతుంది భక్తిశ్రద్ధలతో భక్తులు హరి భజనలు కీర్తనలు ఆలపించి ఉన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆర్థిక వనరుల సృష్టితోనే పంచాయతీ అభివృద్ధి సాధ్యం: కారం సురేష్ బాబు



**రంపచోడవరం, డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో పంచాయతీ సమగ్ర అభివ ృద్ధి చెందాలంటే స్వయంగా ఆర్థిక వనరులు స ృష్టించుకోవడం అత్యంత అవసరమని ఫోక్స్ పేట పంచాయతీ ఉప సర్పంచ్ కారం సురేష్ బాబు స్పష్టం చేశారు. రంపచోడవరం మండలం ఫోక్స్ పేట గ్రామ పంచాయతీ సచివాలయంలో సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన పీసా గ్రామ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ, డిప్యూటీ ఎంపీడీవో కూడా పాల్గొన్నారు. ఐదవ షెడ్యూల్ పరిధిలోని దారిద్ర్య రేఖ దిగువన ఉన్న గ్రామాల్లో పీసా కమిటీల అనుసంధానంతో పంచాయతీ పరిధిలో ఉన్న ఆర్థిక వనరులను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి, అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని సూచించారు. పంచాయతీ ద్వారా కేవలం 10 శాతం నిధులను సమకూర్చగలిగితే, కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి 90 శాతం మ్యాచింగ్ గ్రాంట్ పొందే అవకాశం ఉంటుందని వివరించారు. ఇలా శాశ్వత ప్రత్యామ్నాయ మార్గాలను అవలంబించడం ద్వారా పంచాయతీని పూర్తిస్థాయిలో అభివ ృద్ధి చేయవచ్చన్నారు. తాత్కాలిక పరిష్కారాలకన్నా దీర్ఘకాలిక అభివ ృద్ధి దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగితే పంచాయతీ అభివ ృద్ధి సాధ్యమవుతుందని, ఫోక్స్ పేట పంచాయతీ పరిధిలో ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నాయని కారం సురేష్ బాబు పేర్కొన్నారు. ఈ పీసా గ్రామ సభలో పీసా కమిటీ సభ్యులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పవిత్ర క్రిస్మస్ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, ప్రేమను నింపాలి : ప్రత్తిపాటి

సర్వమానవాళి సంతోషాన్ని కాంక్షించే చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి వరం

ప్రతిఒక్కరి సంతోషం.. ప్రతి కుటుంబానికి సంక్షేమం ప్రభుత్వ సుపరిపాలనకు నిదర్శనం

క్రైస్తవులకు, ప్రజలకు, కూటమి పార్టీల శ్రేణులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు



**చిలకలూరిపేట డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** " పవిత్ర క్రిస్మస్ పర్వదినం మీ కుటుంబాల్లో ఆనందాన్ని, శాంతిని, ప్రేమను, ఆ కరుణామయుని ఆశీస్సులతో ఎనలేని సుఖసంతోషాల్ని అందించాలని కోరుకుంటున్నాను. ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, సేవామార్గాలు ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలి. ఒకరిపై ఒకరు ప్రేమను పంచుకుంటూ, సమాజ, రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు అవుదాం. ప్రతి ఒక్కరి సంతోషం, ప్రతి కుటుంబానికి సంక్షేమమే లక్ష్యంగా ప్రజారంజక పాలన సాగిస్తున్న కూటమిప్రభుత్వ విధానాలు, దూరదృష్టి లక్ష్యాలను ప్రజలు అర్థం చేసుకోవాలి. తమ స్వార్థ ప్రయోజనాలు, కుట్ర రాజకీయాలకు ప్రజల ఐక్యమత్యాన్ని విఛినేం చేయాలని చూస్తున్న దుర్మార్గులకు దూరంగా ఉండాలి. ప్రపంచ పండుగ అయిన క్రిస్మస్ సందర్భంగా కూటమిప్రభుత్వం పాస్టర్లకు గౌరవవేతనం అందించడం, క్రైస్తవ సమాజానికి ఇస్తున్న ఎనలేని గౌరవమనే చెప్పాలి. 6,418 మంది పాస్టర్లకు రూ.50.50 కోట్లు విడుదలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాటపై నిలబడే తన సమర్థతను మరోసారి నిరూపించుకున్నారు. సర్వమానవాళి సంతోషాన్ని కాంక్షించే ఆయన నాయకత్వం ఆంధ్రరాష్ట్రానికి దేవుడిచ్చిన వరం. గతంలో చర్చిల మరమ్మతులకు, పాస్టర్లకు గౌరవవేతనాలు అందించిన నాయకుడు చంద్రబాబు. సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని కాంక్షించే నాయకత్వ లక్షణాలున్న చంద్రబాబు పాలన, రాష్ట్రానికి ఆ జీసస్ ప్రసాదించిన కరుణగా చూడాలని ప్రజల్ని కోరుతున్నా.క్రైస్తవులకు, రాష్ట్ర ప్రజలకు, కూటమి శ్రేణులకు, టీడీపీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను" అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రేమ మరియు కరుణకు ప్రతిరూపం క్రిస్మస్ పండుగ మండలనేని చరణ్ తేజ

**చిలకలూరిపేట డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** క్రిస్మస్ పండుగ అనేది కేవలం సంబరం మాత్రమే కాదని, అది లోక రక్షకుడైన యేసుక్రీస్తు జన్మించిన పవిత్ర దినమని చరణ్ తేజ పేర్కొన్నారు. లోకానికి శాంతిని, ప్రేమను, కరుణను పంచడమే క్రీస్తు బోధనల సారాంశమని ఆయన గుర్తు చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఒకరినొకరు గౌరవించుకుంటూ, ఐకమత్యంతో మెలిగినప్పుడే నిజమైన క్రిస్మస్ సార్థకమవుతుందని అభిప్రాయపడ్డారు.

**చిలకలూరిపేట అభివృద్ధిపై ఆకాంక్ష..**

నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని చరణ్ తేజ ఆకాంక్షించారు. ముఖ్యంగా చిలకలూరిపేట ప్రాంతంలో ఉన్న క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న ఈ వేడుకలు, వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరుకున్నారు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షాన ఉంటుందని, క్రీస్తు చూపిన సేవా మార్గంలో నడుస్తూ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన పునరుద్ఘాటించారు.


**సేవా కార్యక్రమాల పిలుపు...**



పండుగ అంటే కేవలం విందులు, వినోదాలే కాకుండా, ఆపదలో ఉన్న వారికి సాయం చేయడం కూడా అని ఆయన తెలిపారు. ఈ పవిత్ర దినాన నిరుపేదలకు సాయం అందించి, వారి ముఖాల్లో చిరునవ్వు చూడాలని జనసేన కార్యకర్తలకు, యువతకు పిలుపునిచ్చారు."దేవుని దీవెనలు చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ఈ క్రిస్మస్ ప్రతి ఇంటిలో సంతోషాన్ని నింపాలని మనసూర్తిగా కోరుకుంటున్నాను" అంటూ మండలనేని చరణ్ తేజ తన సందేశాన్ని ముగించారు.

## ఐ పోలవరం వద్ద రోడ్డు ప్రమాదం: ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు మృతి





**రంపచోడవరం, డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ పోలవరం జంక్షన్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు దుర్మరణం పాలయ్యారు. బైకు, కారు ఢీకొన్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. సమాచారం మేరకు, ఐ పోలవరం జంక్షన్ వద్ద వేగంగా వచ్చిన కారు ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు పంచాయతీ కార్యదర్శులకు తీవ్ర గాయాలయ్యాయి. ఘటనలో ఏడుగురాళ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి గడ్డం సందీప్ తీవ్రంగా గాయపడగా, అతడిని వెంటనే రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. అలాగే, సీతనపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పెయ్యల విద్యాసాగర్‌కు కూడా ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం రాజమండ్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలోనే ఆయన ప్రాణాలు విడిచారు. ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల ఆకస్మిక మృతి పంచాయతీ శాఖలో తీవ్ర విషాదాన్ని నింపింది. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ సహచరులు, స్థానిక ప్రజాప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## యూవిఆర్ ట్రేడింగ్ కంపెనీ క్యాలెండర్ ఆవిష్కరించిన డాక్టర్ విజయబాబు,అధినేత ఉమ్మిడి వెంకటరావు





**ఏలేశ్వరం, డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** కుల మతాలకతీతంగా లౌకిక వాదాన్ని అనుసరిస్తున్న యువిఆర్ ట్రేడింగ్ కంపెనీ యాజమాన్యం అభినందించదగ్గదని ప్రముఖ వైద్యులు విజయబాబు అన్నారు.బుధవారం ఏలేశ్వరంలో ఎండి ఉమ్మడి వెంకట్రావు నూతన సంవత్సరం క్యాలెండర్లను డాక్టర్ విజయబాబు విజయ నర్సింగ్ హోమ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆవరణలో ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ విజయబాబు మాట్లాడుతూ ఉమ్మడి వెంకట్రావు యువిఆర్ ట్రేడింగ్ కంపెనీ నెలకొల్పి ఉపాధి కల్పించడంతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.కుల మతాల ప్రమేయం లేకుండా అన్ని మతాలను గౌరవిస్తూ ఏసుక్రీస్తు క్యాలెండర్లను ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో విజయ నర్సింగ్ హోమ్ సిబ్బందితోపాటు న్యూ ఇయర్ ట్రేడింగ్ కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జి.మాడుగులలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రత్యేక ప్రార్థనలు, ర్యాలీ, భక్తులకు భోజనాల ఏర్పాటు



**జి.మాడుగుల డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** క్రిస్మస్ పండగను పురస్కరించుకుని క్రిస్ట్ సెంట్రల్ చర్చ్, రచపల్లి ఆధ్వర్యంలో బుధవారం జి.మాడుగుల మండలంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గసాడి రెడ్డిబాబు, శుభమని దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యేసుక్రీస్తు జన్మదినాన్ని స్మరిస్తూ శాంతి, ప్రేమ, క్షమాగుణం, మానవత్వం వంటి విలువలపై ప్రార్థనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో క్రిస్మస్ సందేశాన్ని ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశంతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో యేసుక్రీస్తు బోధనలు, క్రిస్మస్ పండగ ఆవశ్యకతను తెలియజేస్తూ నినాదాలు చేశారు. క్రిస్మస్ అనేది కేవలం పండగ మాత్రమే కాకుండా, సమాజంలో ప్రేమ, ఐక్యత, సేవాభావాన్ని పెంపొందించే పర్వదినమని నాయకులు పేర్కొన్నారు. ర్యాలీ అనంతరం చర్చ్ ప్రాంగణంలో భక్తులకు భోజనాల ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రభాకర్, జాన్ మాస్టర్ తదితరులు పాల్గొని సందేశాలు ఇచ్చారు. క్రిస్మస్ పండగ ద్వారా సమాజంలో శాంతి, సోదరభావం వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు.

## కోసూరి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**రౌతులపూడి డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం పారుపాక గ్రామంలో ముద్రగడ కుటుంబానికి అత్యంత ఆత్మీయులు పారుపాక గ్రామానికి చెందిన శ్రీ కోసూరి శ్రీనివాస్ రాజు తండ్రి కోసూరి అబ్బాయి రాజు ( కోడూరు రాజు) ఇటీవల కాలంలో స్వర్గస్తులైనారు వారి కుటుంబ సభ్యులను ప్రతిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు వారి నివాసం వద్ద కలిసి పరామర్శించడం జరిగింది. గిరిబాబు మాట్లాడుతూ రాజు మరణవార్త కలచివేసిందన్నారు మా తాత వీరరాఘవరావు, నాన్న పద్మనాభం పోటీ చేసిన ప్రతి ఎన్నికల్లోనూ కోడూరు రాజు చూపించిన ఆదరణ, ఎందరొచ్చినా ఆయన ఇచ్చిన ఆతిధ్యం, చివరి శ్వాస వరకూ ఆయన పంచిన ప్రేమ తరతరాలూ గుర్తుంచుకుంటాం అన్నారు. రాజు తో మా బంధం ఎప్పటికీ అమూల్యమే. వారంక్రితమే రాజు యోగక్షేమాలను ఫోన్లో ముద్రగడ పద్మానభం అడిగి తెలుసుకున్నారని రాజు కి అంతిమ వీడ్కోలు చెప్పడానికి గుండె బరువెక్కిందని. ఆ మహనీయుడు భౌతికంగా లేకపోవడం ఎప్పటికీ పెద్ద లోటేనని. ఆయనకు సద్గతులు కలుగుతాయని. రాజు కుటుంబంతో ఎప్పటికీ ఆత్మీయంగానే ఉంటామని కోడూరి రాజు కి గిరిబాబు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొల్లు చిన్న దివాణ%శీ% రౌతులపూడి ఉప సర్పంచ్ వాసిరెడ్డి భాస్కర్ బాబు పారుపాక సర్పంచ్ జయబాబు ఎస్ అగ్రహారం గ్రామ సర్పంచ్ శ్రీను గొల్లు వెంకటరమణ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామ స్థాయిలో టిడిపి బూత్ కమిటీల పటిష్టతకు కార్యాచరణ





**శంఖవరం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** గ్రామస్థాయి నుండి తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీలను ఏర్పాటు చేసి, పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నట్లు స్టేట్ శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ భీమాబత్తుల సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వ విప్, తుని నియోజకవర్గం ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశాల మేరకు ఎస్ అన్నవరంలో 94 నుండి 97 బూత్ ఇంచార్జ్, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ భీమాబత్తుల సత్యనారాయణ సమక్షంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు బోడాల జమీలు ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పోలిశెటి రామలింగేశ్వరరావు, అప్పన రమేష్, చోడిశెట్టి శేషగిరి, తుమ్మలపల్లి నాని, అమలాపురపు సత్యనారాయణ, సాక రాము, పోలిశెట్టి మార్కండేయులు, బోడాల సాగర్, సాక రామకృష?, కాళ్లరాము, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెర్నేకల్‌లో క్రిస్మస్ సందర్భంగా ఉచిత త్రాగునీటి సేవ



**దేవనకొండ, డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** తెర్నేకల్ గ్రామంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని సేవాభావంతో ఉచిత త్రాగునీటి సరఫరా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఏ.బి.ఎం చర్చి సమీపంలో మాజీ సర్పంచ్ బి. రాజన్న, మాజీ ఉపసర్పంచ్ జి. సత్యరాజు ఆధ్వర్యంలో ట్యాంకర్ ద్వారా గ్రామ ప్రజలకు త్రాగునీటిని అందించే ఏర్పాట్లు చేశారు. క్రైస్తవుల ప్రధాన పండుగైన క్రిస్మస్ సందర్భంగా చేపట్టిన ఈ సేవా కార్యక్రమం గ్రామస్తుల నుంచి ప్రశంసలు పొందింది. ఈ కార్యక్రమాన్ని సంఘ కాపరి రెవరెండ్ కె. సాదోక్ మోరిస్, కడివెల్ల సంఘ కాపరి ఎం. రాజు ప్రార్థనలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సేవాభావానికి ప్రతీక అని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజ ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం. అరుణ్ కుమార్‌తో పాటు సంఘ పెద్దలు పాల్గొని నిర్వాహకులను అభినందించారు. అనంతరం సంఘ కాపరి మరియు సంఘ పెద్దలు ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులకు నూతన సంవత్సర క్యాలెండర్లను బహూకరించారు.

## ప్రమాదంలో గాయపడ్డ పులపర్తి బుజ్జిని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గోకవరం, డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలానికి చెందిన టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ పులపర్తి బుజ్జి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా, ఆయనను జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ బుధవారం పరామర్శించారు. బైక్‌పై ప్రయాణిస్తున్న సమయంలో వీర్లంకపల్లి సమీపంలో ప్రమాదానికి గురైన పులపర్తి బుజ్జి ప్రస్తుతం గోకవరం ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి చేరుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు. పులపర్తి బుజ్జి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, గండేపల్లి టీడీపీ అధ్యక్షులు పోతుల మోహనరావు, గోకవరం మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు, మాజీ జడ్పీటీసీ పాలూరి బోసి బాబు, మాజీ సొసైటీ చైర్మన్ దాసరి తమ్మన్న దొర, మండల ప్రధాన కార్యదర్శి గునుపే భరత్‌తో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ నాయకులు ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు.

## విజయవాడలో ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ గంజాయి. నాగమునిగారికి సన్మానం కార్యక్రమం

ఫ్యూచర్ డాక్టర్ ఓవర్సీస్ ఆర్.నూతన సంధ్య వారి ఆధ్వర్యంలో...



**నందికొట్కూరు డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** విజయవాడలోని బెంజ్ సర్కిల్లో ఫ్యూచర్ డాక్టర్ సంధ్య ఓవర్సీస్ వారి కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ నూతన సంధ్య ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంజాయి. నాగముని గారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నతమైన పదవులను వారు పొందాలి అని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్ నూతన సంధ్య కిరణ్ కుమార్ ప్రిన్సి జ్యోతి వారి సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగినది.

## జనసేన సేవాదళ్ పేరుతో పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**శంఖవరం, డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఉత్తరకంచి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు కాకడ మహాలక్ష్మి(జీజ్జిలు ) ఇటీవల కాలంలో మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు జనసైనికులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మహాలక్ష్మి కుటుంబ సభ్యులకు జనసైనికులు తమ వంతు సహాయంగా నిత్యవసర వస్తువులు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శీరం శ్రీను మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా జనసేన సేవాదళ్ పేరుతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో జనసేన పార్టీ తరపున మరింత సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి కార్యచరణ చాపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పిన శ్రీను, అన్నెం నాగు, బెండా నానాజీ, అనపర్తి రమేష్, కొసనం ఏసు, కొసనం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## 216 జాతీయ రహదారిపై యాక్సిడెంట్ జోన్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్





**చెరుకుపల్లి, డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన తక్షణ చర్యలను చేపట్టాలని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎన్ఎస్ఎల్ ఏరియా నుండి కనగల గ్రామ ఏరియా వరకు యాక్సిడెంట్ జోన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారికి అనుసంధానంగా ఉన్న అప్రోచ్ రోడ్లలో ఏర్పాటు చేస్తున్న స్పీడ్ బ్రేకర్స్ ను పరిశీలించి వాటి ముందు తెలుపు రంగు లైన్స్ ను ఏర్పాటు చేయాలని ,రాత్రి సమయాల్లో స్పష్టత కోసం ఎల్లో బ్లీచింగ్ లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా మండల కేంద్రమైన చెరుకుపల్లి అంబేద్కర్ సెంటర్లో పరిస్థితి సమీక్షించారు ఈ మధ్యకాలంలో ఇక్కడ రోడ్డు ప్రమాదం జరిగి అన్నా- చెల్లెలు విద్యార్థులు ఇద్దరు కాళ్ళు పోగొట్టుకున్న సంఘటనపై విచారించారు. మోటారు బైక్లు నడిపే ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా హెల్మెట్లు ధరించే విధంగా అవగాహన కార్యక్రమాలను విధిగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఏ చిన్నపాటి ప్రమాదం జరిగిన ప్రాణాలు పోగొట్టుకున్న సందరాలే ఎక్కువగా ఉన్నాయని వాహనదారులు కూడా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ హెల్మెట్ ను ధరించాలని జిల్లా ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు ,ఎస్సై అనిల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలి

అఖిల్ విద్యాసంస్థల చైర్మన్ ఇనకోటి గంగాధర్





**శంకవరం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు అఖిల్ విద్యాసంస్థల్లో అధినేత ఇనకోటి గంగాధర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాస్టర్లు జ్యోతి అమ్మ,తాకి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ క్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలని,ఏసుక్రీస్తు చూపిన బాటలో నడిచి,సర్వమానవాళి సుఖసంతోషాలతో ఉండాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రత్యేక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా అఖిల్ విద్యాసంస్థల అధినేత ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ,త్యాగం,మానవత్వానికి ప్రతీక అని తెలిపారు.విద్యార్థులు మంచి విలువలు క్రమశిక్షణతో ఉంటూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ప్రతి విద్యార్థి మంచి నడవడిక,నైతిక విలువలు పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇనకోటి సునీత,స్కూల్ ఇంచార్జి నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు. ?

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

# పోక్సో కేసు లో నిందుతుడి అరెస్ట్

**రౌతులపూడి డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** 24.12.2025 వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు రౌతులపూడి పోలీస్ స్టేషన్ (కోటనందూరు పిఎస్ ) లో ది 16.12.2025 వ తేదీన నమోదు కాబడిన సి ఆర్ నెంబర్ 229 /2025 యు/ఎస్ 64(2),( ఎం) బి.ఎన్.ఎస్ సెకండ్ 5( ఎల్) ఆర్/ డబ్ల్యు 6 అఫ్ పోక్సో ఏ సిటీ 2012 కేసు లోని దర్యాప్తు లో భాగంగా, పరారీ లో ఉన్న ముద్దాయి అయిన రౌతులపూడి మండలం ఏ మల్లవరం గ్రామానికి చెందిన చిందాడ నందు కిషోర్ నందు తండ్రి లేట్ సత్తిబాబు, న్యూ రెసిడెంట్స్ అఫ్ క్వారీ మార్కెట్, రాజమండ్రి అను వారిని పెద్దాపురం డి.ఎస్.పి గారు వారి సిబ్బంది సహకారం తో రౌతులపూడి మండలం, బి బి పట్నం సెంటర్ దగ్గర, బి బి పట్నం పోవు రోడ్ పక్కన అరెస్ట్ చేసి జ్యూడిషల్ రిమాండ్ నిమిత్తం గౌరవ జె ఎఫ్ సి ఎం ' ఎస్ తుని వారి ముందు హాజరు పంపడమైనది, గౌరవ మేజిస్ట్రేట్ వారు ముద్దాయి కి 14 జ్యూడిషల్ రిమాండ్ విధించడం అయింది

# బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గా డాక్టర్ గ్లోరి





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి( అఫీషియల్ స్పోక్స్ పర్సన్ ) గా పిట్టలవానిపాలెం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి నియామకం పై డాక్టర్ గ్లోరి బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆశీస్సులతో నాకు బాపట్ల జిల్లా పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి అఫీషియల్ స్పోక్స్ పర్సన్ గా నియమించారని తెలుగుదేశం పార్టీ కోసం నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తానని తెలిపారు

# పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, క్షత్రియ సమాజ్ ఎన్నికలలో పోటీ చేస్తున్న అధ్యక్ష, కార్యదర్శులకు క్షత్రియ సమాజ్ ఎన్నికల అధికారి డమాంకర్ రవీందర్ గుర్తులను కేటాయించారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ సమాజ్ పాఠశాలలో బుధవారం గుర్తుల కేటాయింపు జరిగింది. అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న గటడి ఆనంద్ కు త్రాసు, పడాల్ మనోజ్ కు నిచ్చెన, బారడ్ గంగా మోహన్ కుర్చీ గుర్తులను కేటాయించారు. కార్యదర్శి పదవికి పోటీ చేస్తున్న అల్జాపూర్ సతీష్ కు ఫ్యాన్, ఘటడి గుండు చంద్రశేఖర్ కు ఆటో, జెస్సు వినోద్ కు గోడ గడియారం, డీకే రాజేష్ కు బీరువా, సంతని విజయ్ కు జగ్గు గుర్తులను కేటాయించారు. అంతకుముందు అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న పడాల్ మనోజ్, బారడ్ గంగా మోహన్ లు కుర్చీ గుర్తు కావాలని పోటీ పడడంతో ఎన్నికల అధికారి డ్రా తీశారు. ఈ డ్రాలో బారడ్ గంగా మోహన్ విజయం సాధించడంతో కుర్చీ గుర్తును కేటాయించారు. అదేవిధంగా కార్యదర్శి పదవికి పోటీ చేస్తున్న సంతని విజయ్, డీకే రాజేష్ ఇద్దరూ బీరువా గుర్తు కోసం పోటీ పడగా ఎన్నికల అధికారి డ్రా తీశారు. డ్రాలో డీకే రాజేష్ గెలవడంతో బీరువా గుర్తును కేటాయించారు. ఈనెల 28న ఉదయం 8 గంటల నుంచి 2గంట వరకు లక్ష్మీనారాయణ మందిరంలో పోలింగ్ కొనసాగుతుందని ఎన్నికల అధిక్షారి చెప్పారు. అదేరోజు మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాల నుంచి ఓట్ల లెక్కింపు నిర్వహించి విజేతలను ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎన్నికల అధికారి బదాం రాజేందర్, సహాయ ఎన్నికల అధికారులు కర్తన్ కిషన్, సలహాదారులు దోండి బుడ్డు శంకర్, కర్తన్ మధుసూదన్, సాత్ పుతే శ్రీనివాస్, న్యాయ సలహాదారులు అల్జాపూర్ చంద్రప్రకాష్, కాందేశ్ సంగీత, క్షత్రియ సమాజ్ రాష్ట్ర కార్యదర్శులు పడాల్ గణేష్, పండిత్ ప్రేమ్, యువజన సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు సాత్ పుతే సంతోష్, దుమాని నీరజ్ పాల్గొన్నారు.

# సిసి రోడ్డుపై ఇసుకను తొలగించాలని వినతి..! గంటల్లో స్పందన...!



**నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో సీసీ రోడ్డుపై ఇసుక, మట్టి పేరుకుపోవడంతో ద్విచక్ర వాహనదారులు స్లిప్ అయి ప్రమాదాలకు గురవుతున్నారని రాపోలు ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సమస్యను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ మల్లేశం కు వినతిపత్రం అందజేశారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్య తమ దృష్టికి ఇప్పటికే వచ్చిందని, రోడ్డు శుభ్రత చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వారు వెంటనే స్పందించారు. గంటల వధిలోనే కమిషనర్ కార్మికులతో రోడ్డు శుభ్రం చేయించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... త్వరలోనే రోడ్డు ఊడ్చే యంత్రం తెచ్చేలా ఉన్నత అధికారులతో మాట్లాడుతానని పేర్కొన్నారు. వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కు, కమిషనర్ కు, ప్రభాకర్, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు..

# సామాన్య ప్రజల కోసం పోరాడే అక్షర సైన్యమే ఆర్టిఐ కమిటీ


## వ్యవస్థాపక అధ్యక్షులు నరేష్ కుమార్ నాయక్....



**రాజపేట డిసెంబర్ 24. (అఖండభూమి న్యూస్):** సమాచార హక్కు చట్టం 2005 అమలు, ప్రజలకు పారదర్శక పాలన అందించాలని లక్ష్యంతో న్యూస్ ఆర్థిక సమాచార హక్కు చట్టం పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా ప్రయోజనానికి సంబంధించిన దరఖాస్తులు, ఫిర్యాదులు అధికారికంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆప్యాయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కట్ట నరేష్ కుమార్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, నిధుల వినియోగంపై పారదర్శకత అవసరమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన సమాచారం దాచారం చట్ట విరుద్ధమని తెలిపారు. ఆర్టిఐ చట్టం ద్వారా ప్రజలు ప్రశ్నించే హక్కు పొందగలిగారని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు జవాబిదారితనంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఐ నాయకులు సిద్దిరాజు మాట్లాడుతూ గ్రామస్థాయిలో పరిపాలన లోపాలు, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం, సమాచారం ఇవ్వడంలో జరుగుతున్న జాప్యాన్ని తప్పుపట్టారు. ప్రజా ప్రయోజన దరఖాస్తులలో ముఖ్య అంశాలను వివరించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి పనుల పూర్తి వివరాలు, ఉపాధి హామీ, సంక్షేమ పథకాల అమలు నివేదికలు, ఖాతాలు, ఓచర్లు, తీర్మానాల ప్రతులు, అధికారుల విధి నిర్వహణపై పారదర్శకత, ఎంపీడీవో కార్యాలయ అధికారులు దరఖాస్తులను స్వీకరించి, ఆర్టిఐ ప్రకారం నివేత గడువులో సమాచారం అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టిఐ పోరాట కమిటీ నాయకులు సమాచారం ప్రజల హక్కు, అవినీతి, అక్రమాలపై పోరాటం ఆర్టిఐ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రాజపేట మండల ప్రజలలో సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుతూ, ప్రజాస్వామ్య విలువలను మరింత బలపరిచేందుకు కృషి చేశామని అన్నారు....

# గోకవరం జూనియర్ కళాశాల ప్రహరీ గోడకు శంకుస్థాపన





**గోకవరం, డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు పడింది. కళాశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శాసన సభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానాల (టిటిడి) బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇండియన్ నెట్వర్క్ ఫౌండేషన్ (యు.ఎస్.ఎ) ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టారు. ఫౌండేషన్ ప్రెసిడెంట్ కె.వి. రావు మార్గదర్శకత్వంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. బాలక ృష? రావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇండియన్ నెట్‌వర్క్ ఫౌండేషన్ వంటి సేవా సంస్థ కళాశాల అభివ ృద్ధికి ముందుకు రావడం ఎంతో ఆనందదాయకమని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. ఈ సందరేగా కళాశాల అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేస్తున్న ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. మొదటి దశలో 843 అడుగుల మేర ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నట్లు ని ర్వాహకులు తెలిపారు. మిగిలిన ప్రభుత్వ స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో మిగిలిన ప్రభుత్వ భూమికి కూడా పూర్తి స్థాయిలో ప్రహరీ గోడ నిర్మాణాన్ని ప్రభుత్వం ద్వారా గానీ, లేదా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా గానీ చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా గోకవరం మండల టిడిపి నాయకులు దాసరి సీతారామక ృష? కళాశాల అభివ ృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే సమక్షంలో ప్రకటించారు. విద్యార్థుల అవసరాలను ద ృష్టిలో పెట్టుకొని సీతారామక ృష? సేవలను కళాశాల యాజమాన్యం వినియోగించుకోవాలని ఎమ్మెల్యే నెహ్రూ సూచించారు. కళాశాల అభివ ృద్ధి కోసం మండలంలోని దాతలు కూడా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ సహకారంతో పాటు ప్రజల భాగస్వామ్యం ఉంటేనే విద్యాసంస్థలు మరింత బలోపేతం అవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, గోకవరం మండల టిడిపి అధ్యక్షులు పిల్లా చంటి బాబు, సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మన్న దొర, మంగ రౌతు రామక ృష?, మాజీ జడ్పిటిసి పాలూరి బోసిబాబు, బిజెపి మండల అధ్యక్షులు ఇనుకోటి బాపన్న దొర, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, పైలా శ్రీనివాసరావు, పోసిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యడ్లపాడులో బుల్లెట్ దొంగల ముఠా గుట్టురట్టు

## ముగ్గురు నిందితుల అరెస్ట్. 4 వాహనాలు స్వాధీనం

## వసూలు చేసిన సొత్తు విలువ రూ. 3.70 లక్షలు





**చిలకలూరిపేట డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** యడ్లపాడు మండల పరిధిలో వరుసగా ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల ముఠాను యడ్లపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి సుమారు రూ. 3,70,000 విలువైన నాలుగు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

**అసలేం జరిగిందంటే...?**

గత కొన్ని రోజుల క్రితం యడ్లపాడు మండల పరిధిలో ఇంటి ముందు పార్క్ చేసిన ఒక రాయల్ ఎన్‌ఫీల్డ్ (బుల్లెట్) వాహనం దొంగతనానికి గురైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ఉన్నతాధికారుల ఆదేశాలతో దర్యాప్తును వేగవంతం చేశారు.

**పోలీసుల మెరుపు దాడి నిందితుల గుర్తింపు...**

చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బ నాయుడు పర్యవేక్షణలో, యడ్లపాడు ఎస్ఐ టి.శివరామక ృష? తన సిబ్బందితో కలిసి నిఘా పెట్టారు. అనుమానితుల కదలికల ఆధారంగా చిలకలూరిపేటకు చెందిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో:

1) పోలిశెట్టి మహేష్ బాబు

2) చిలక విగ్నేష్ (అలియాస్ సన్నీ)

3)పల్లపు ఆంజనేయులు ఉన్నారు

స్వాధీనం చేసుకున్న వాహనాలు: నిందితులను విచారించగా, వారు చేసిన దొంగతనాల వివరాలు బయటపడ్డాయి. వారి వద్ద నుండి మొత్తం 4 వాహనాలను పోలీసులు రికవరీ చేశారు:

2 )రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటార్ సైకిళ్లు

2) స్కూటీలు

వీటి మొత్తం విలువ సుమారు 3.70 లక్షల రూపాయలు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు పోలీసులు వెల్లడించారు.

**అధికారుల అభినందనలు...**

చాకచక్యంగా వ్యవహరించి, అతి తక్కువ సమయంలోనే నిందితులను పట్టుకుని, వాహనాలను స్వాధీనం చేసుకున్న యడ్లపాడు ఎస్ఐ మరియు పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

# యువతను,యువశక్తిని నిర్వీర్యం చేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం



## డ్రగ్స్, గంజాయి మరియు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం....డివైఎఫ్ఐ

**దేవనకొండ డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** సమాజ అభివ ృద్ధిలో సమాజ పురోగతిలో యువతది కీలకమైన పాత్రఅని అటువంటి యువత మత్తు పదార్థాలకు బానిసలై సమాజానికి కుటుంబానికి భారంగా మారుతున్నారని డ్రగ్స్ కు యువత దూరంగా ఈ నేపథ్యంలోనే ఉండాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ ఏఎస్ఐ ఎస్బి శ్రీనివాసులు పేర్కొన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి వంటి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన ప్రచారంలో భాగంగా మండలంలోని తెర్నేకల్ గ్రామం నుండి దేవనకొండ వరకు ఆ సంఘం కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందరేగా తెర్నేకల్ దేవనకొండ గ్రామాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలు సంఘం మండల కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది ఈ సందరేగా నాయకులు మాట్లాడుతూ సామాజిక ఆర్థిక రాజకీయ లలో ప్రధాన పాత్ర యువకులదని ఒక దేశం ముందుకెళ్లాలన్నా ఒక ప్రాంతంగాని ,దేశం గానీ ముందుకెళ్లాలన్న, తిరుగమనం చెందాలన్నా యువత పాత్ర అత్యంత కీలకం, నేటి యువకులు భావిభారత నిర్మాతలు అనే సూక్తి యువత కేంద్రంగా వచ్చినది, యువత సమాజానికి దేశానికి భారంగా మారితే దాని పర్యావసనాలు, పరిణామాలు చాలా తీవ్రంగా ఉండి సమాజ పురోగతి మీద దాని ప్రభావం విపరీతంగా ఉంటుందనీ కావున డ్రగ్సు గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు, మత్తు పదార్థాలు అమ్మే వారి పట్ల కఠినంగా పోలీసులు ప్రభుత్వం వివరించాలని వీరి వలన సమాజానికి మానవుల విలువలకు తీవ్ర ఆటంకం జరుగుతుందని పేర్కొన్నారు కొంతమంది ఆదాయం కోసం యువకుల భవిష్యత్తును పణంగా పెడుతున్నారని మండలంలో గ్రామీణ గంజాయి వినియోగం పెరుగుతుందని వారి పేర్కొన్నారు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల పై ప్రభుత్వ మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ సందరేగా నెల్లూరు నగరంలో జరిగిన సంఘటన బాధాకరమని యువకుల తరపున నిలబడిన పెంచలైన హత్య చేయడం డ్రగ్స్ ముఠాల బరితెగింపును తెలియజేస్తుందని వారి పేర్కొన్నారు యువత చేయి చేయి కలిపి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం మొక్కుబడి కార్యక్రమాలు కాకుండా క్షేత్రస్థాయిలో ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలను నిరోధించవచ్చని ఆ విధమైన కార్యాచరణ ప్రభుత్వం మొదలు పెట్టాలని వారి కోరారు డ్రగ్స్ అంతం డివైఎఫ్ఐ పంతం అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా గంజాయి డ్రగ్స్ వ్యతిరేకంగా డివైఎఫ్ఐ పనిచేస్తుందని వారి పేర్కొన్నారు ఈ కార్యక్రమం సంఘీభావంగా కనేకల్ దేవనకొండ జూనియర్ కాలేజ్ మరి హైస్కూల్ విద్యార్థి విద్యార్థినులు అదేవిధంగా అధ్యాపక బ ృందం డిటిఎఫ్ నాయకులు గాదె రోషన్న, నబిరసూల్ డిప్యూటీ తాసిల్దార్ రవి పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ కొంతమంది యువత సమాజానికి భారంగా మారుతున్న పరిస్థితులు కనబడుతున్నాయి దానికి ప్రధాన కారణం యువతలో వస్తున్నటువంటి అన్యవర్గ ధోరణులు లో వాటికి కారణమైనటువంటి దుర్వ్యసనాలు దురాలవాట్లు వాటికి బానిసలుగా కొంత యువత తయారవుతుందను ప్రధానంగా మత్తు పదార్థాలైన డ్రగ్స్ ,గంజాయి తదితర మాదక ద్రవ్యాలకు అదేవిధంగా మద్యం విపరీతమైన వినియోగం వలన యువత సమాజానికి భారంగా మారుతుందను అందువలన మనము, మన కుటుంబాలు, మన ఊరు ,మన రాష్ట్ర ,దేశ భవిష్యత్తుల ద ృశ్య మత్తు పదార్థాలకు దూరంగా ఉండే ప్రయత్నం చేద్దాం సమాజాన్ని నిర్మించే మనం సమాజ వ్యతిరేక శక్తులుగా కాకుండా సమాజాన్ని ముందుకు తీసుకుపోయే వ్యక్తులుగా డ్రగ్సు గంజాయికి వ్యతిరేకంగా ఉందామనీ పేర్కొన్నారు మనము మనతోపాటు ఈ సమాజంలో ఉండే యువతని చైతన్యం చేసే బాధ్యత ప్రతి ఒక్క యువకుడు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అలాంటి అవగాహన కార్యక్రమానికి భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు యువత సహకారంతో నవభారత నిర్మాణానికి కలసి అడుగులో అడిగేద్దాం. సమాజాన్ని మన భవిష్యత్తును బంగారుమయం చేసుకునేందుకు చెయ్యి చెయ్యి కలిపి ముందుకెళదాం. మనం మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం మత్తుకు బానిసలు కాకుండా చూద్దాం అన్నారు , డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు మహేంద్ర వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బి బాలక ృష?, జిల్లా నాయకులు రవి, సిఐటియు మండల కార్యదర్శి అశోక్ ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్ బాషా, డివైఎఫ్ఐ మండల నాయకులు జీఎన్ఆర్ నాగేంద్ర ,అనిల్ కుమార్, వీరేంద్ర, నాయుడు, కేబీ నాగేంద్ర, కౌలుట్ల, ప్రజా సంఘాల నాయకులు దొడ్డప్ప, పరమేస్ ,లక్ష్మిరెడ్డి ,కెపి రాముడు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగాలు చేయలేము.. మహా ప్రభో....!!!!!

## యూట్యూబర్ నుండి మమ్మల్ని విముక్తి చేయండి

## సెలవులు పెట్టి వెళ్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

## ప్రభుత్వం చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి




**డిసెంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి మండలంలో యూట్యూబర్ నుండి తమను విముక్తి చేయాలని లేని పక్షంలో సెలవులు పెట్టి వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని కావున మమ్మల్ని యూట్యూబర్ నుండి విముక్తి చేయాలని ప్రభుత్వ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మన అఖండ భూమి దినపత్రికలో యూట్యూబర్ వార్త సంచలం సృష్టించింది. ఈ వార్తను చదివిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగులు మమ్మల్ని కూడా బెదిరింపులు చేస్తున్నాడని తాము ఉద్యోగాలు చేయలేమని త్వరలో జిల్లా ఉన్నతాధికారికి ఫిర్యాదు చేయడానికి సిద్ధమైనట్లు సమాచారం.. చాలామంది బాధితులు త్వరలో కర్నూలు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం. మరి కొంతమంది అధికారులు యూట్యూబర్ వల్ల ఇబ్బందులు వస్తాయేమోనని భయపడుతున్నారు. ప్రతి ప్రభుత్వ ఆఫీసులో చెక్కర్లు కొడుతూ వాళ్ల వీక్ నెస్ ను కనుగొని వాళ్లకు యూట్యూబ్ లో వీడియోలు అప్లోడ్ చేస్తానని భయభ్రాంతులను గురి చేస్తూ డబ్బులు తండుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. క్రిష్ణగిరి మండలంలో పాసుబుక్కులు ఇస్తానని వెల్దుర్తిలోని ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం. ఇప్పటికైనా క్రిష్ణగిరి మండలంలోనీ



అధికారులు వెంటనే పాస్ బుక్ వ్యవహారంపై సమగ్ర విచారణ చేసి అతనిపై చర్యలు తీసుకోవాలని వెల్దుర్తి కిష్ణగిరి మండల ప్రజలు కోరుతున్నారు. మండలంలో ఎక్కడైనా ఖాళీ ల్యాండ్ కనబడితే ఆక్రమించడానికి సిద్ధపడ్డాడు.. గతంలో వెల్దుర్తి చెందిన వ్యక్తి ఖాళీ స్థలంలో దర్జాగా ట్రాక్టర్ తో రాళ్ళు వేసినట్టు సమాచారం.. ఆ విషయం ఖాళీ స్థలానికి చెందిన వ్యక్తికి తెలియడంతో వెంటనే అతనిని సంప్రదించగా డాక్యుమెంట్లు తీసుకురావాలని సూచించాడు. ఆ వ్యక్తి వెంటనే పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వాలని నిర్ణయించుకోవడంతో అక్కడ కూడా అతనికి చెందిన వారితో కంప్లైంట్ రాకుండా చూసుకోవడంతో వెంటనే ఆ వ్యక్తి కర్నూల్లోని ఎస్పీని కలవడానికి సిద్ధమయ్యాడు. ఆ విషయం తెలుసుకున్న యూట్యూబర్ వెంటనే అక్కడి నుంచి పరారయ్యాడు. ఇలాంటి సంఘటనలు చాలా వరకు ఉన్నాయి.. ఆ యూట్యూబర్ అధికారులకు ముడుపులు అందించినట్లు సమాచారం. ఆ విషయం ఎక్కడ బయటపడుతుందోనని అధికారులు భయపడుతూ చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ యూట్యూబర్ పై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ యూట్యూబర్ పై చర్యలు తీసుకోవడానికి అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559